R.N.I.NO : APTEL16159

# జనసూర్య శ్రీ

janasurya. com

సంపుటి : 2 | సంచిక : 184 | అనంతపురము | సంపాదకులు : ఓగేటి భాస్కర | గురువారం 26 అక్టోబర్ 2023 | పేజీలు -10 | వెల : 5

## నీతి ఆయోగ్ సహకారంతో రాష్ట్ర ప్లాన్ తయారీ

- డిశంబరుకు స్టేట్ విజన్ ప్లాన్-2047 సిద్ధం
- 3 రోజులపాటు వర్క్‌షాపు

**అమరావతి**

వికసిత్ భారత్-2047 లో భాగంగా నీతి ఆయోగ్ సహకారంతో స్టేట్ విజన్ ప్లాన్-2047 ను ఈ డిశంబరు మాసాంతానికల్లా సిద్దం చేసేందుకు రాష్ట్ర ఉన్నత అధికారులు కసరత్తు మొదలు పెట్టారు. ప్రాథమిక, ద్వితీయ, సామాజిక రంగాల వృద్ధి వ్యూహంతో ఆయా శాఖల దృక్కోణ ప్రణాళికలను రూపొందించేందుకు అవసరమైన మార్గదర్శకాలు, సూచనలు, సలహాలను నీతి ఆయోగ్ అధికారులు రాష్ట్ర అధికారులకు అందజేశారు. రాష్ట్ర ప్రణాళికా శాఖ అధ్వర్యంలో మూడు రోజులపాటు జరుగనున్న ఈ వర్క్‌షాపు వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో బుధవారం ప్రారంభమైంది. నీతి ఆయోగ్ అదనపు కార్యదర్శి వి.రాధా అధ్యక్షతన జరిగిన తొలిరోజు వర్క్‌షాపులో ఆమె మాట్లాడుతూ -మిగతా3లో







## కొత్త పాస్‌పోర్ట్‌లు వచ్చేస్తున్నాయ్

- డిజిటల్ మార్పునకు నాంది పలికేందుకు భారత్ సిద్ధం
- ఇంటిగ్రేటెడ్ చిప్‌తో కొత్త ఈ-పాస్‌పోర్ట్
- ప్రభుత్వ 'డిజిటల్ ఇండియా' లక్ష్యంలో పాస్‌పోర్ట్ సేవా కార్యక్రమం గణనీయమైన పాత్ర

2

## పోలవరం ప్రాజెక్ట్ పనుల పురోగతిని పరిశీలించాం



- రాష్ట్ర జల వనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు
- లోయర్, అప్పర్ కాఫర్ డ్యాంల మధ్య ఏరియాలో డీ వాటర్ వర్క్స్ జరుగుతున్నాయి
- లోయర్ అప్పర్ కాఫర్ డ్యాంల మధ్య.. సీఫేస్ ఎక్కువ ఉండటంతో పనులకు ఆటంకం కలుగుతుంది
- నిర్వాసితుల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది

**పశ్చిమగోదావరి జిల్లా**

పోలవరంలో రాష్ట్ర జల వనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు పర్యటించారు. ప్రాజెక్టులో దిగువ కాఫర్ డ్యాం వద్ద జరుగుతున్న డి వాటరింగ్ పనులను ఆయన పరిశీలించారు. ఎగువ, దిగువ కాఫర్ డ్యాంల మధ్య ఉన్న సీ ఫేజ్ నీటి మళ్లింపు పనులను స్వయంగా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పోలవరం ప్రాజెక్ట్ పనుల పురోగతిని పరిశీలించామని.. -మిగతా3లో

### చంద్రబాబు ఎప్పుడూ ప్రజల కోసమే

# ఆలోచించేవారు

- తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలోని అగరాలలో 'నిజం గెలవాలి' కార్యక్రమం
- సభలో ప్రజలను ఉద్దేశించి చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి ప్రసంగం
- టీడీపీ అధినేతపై కేసుల్లో ఆధారాలు ఏవని ప్రభుత్వానికి ప్రశ్న
- ఈ పోరాటం కేవలం తనదే కాదని, ప్రజలందరిదీ అని వ్యాఖ్య
- నాన్నగారు మాకు చెప్పిందదే: నారా భువనేశ్వరి
- ఎంత కష్టమైనా సరే నిజాయతీని వీడొద్దన్నారని వెల్లడి



**చంద్రగిరి**

టీడీపీ అధినేత చంద్రబాబు ఎప్పుడూ ప్రజల కోసమే ఆలోచించేవారని ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి అన్నా రు. ప్రజల తర్వాతే కుటుంబానికి ప్రాధాన్యం ఇచ్చేవారని తెలిపారు. తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలోని అగరాలలో నిర్వహించిన 'నిజం గెలవాలి' కార్యక్రమంలో నారా భువనేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రసంగించారు. చంద్రబాబు తమ జీవితాల్లో వెలుగులు నింపుతారని రాష్ట్ర ప్రజలు విశ్వసిస్తున్నారని అన్నారు. "నా బాధను మహిళలు అర్థం -మిగతా3లో

## రాముడిని ఇంకా ఎన్ని సార్లు వాడుకుంటారు?

- మోదీపై కపిల్ సిబాల్ విమర్శలు
- త్వరలోనే అయోధ్య ఆలయంలోకి శ్రీరాముడు రాబోతున్నాడన్న మోదీ
- రాముడి సద్గుణాలు బీజేపీలో కనిపించవన్న సిబాల్
- రాముడి సద్గుణాలను మీరు ఎందుకు స్వీకరించరని మోదీకి ప్రశ్న

2



## సామాజిక భేరి మోగించబోతున్నాం

**గుంటూరు**



ఆంధ్రప్రదేశ్‌లోని మొత్తం 175 నియోజకవర్గాల్లోనూ వైఎస్సార్‌సీపీ తరపున సామాజిక భేరి మోగించబోతున్నట్లు పార్టీ నేత, రాష్ట్ర మంత్రి ప్రకటించారు. ఈ సామాజిక భేరి ద్వారా పెత్తందార్ల కోటలు బద్ధలు కొట్టబోతున్నామని అన్నారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జోగి రమేష్‌తోపాటు వైఎస్సార్‌సీపీ నేతలు పలువురు సామాజిక భేరీ బస్సు యాత్రకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేతలు మీడియాతో మాట్లాడారు. "ఇచ్ఛాపురం, తెనాలి, శింగనమలో రణభేరి మోగించబోతున్నాం. పేదలు పెత్తందారుల మధ్య యుద్ధం జరగబోతోంది" అంటూ జోగి రమేష్ వివరించారు. -మిగతా3లో





## బంధించారు.. కర్రలతో కొట్టారు

- నరకం కనిపించింది!
- గాజా సొరంగంలోకి చేరుకున్నాక బాగానే చూసుకున్నారు
- హమాస్ చెరనుంచి విడుదలైన మహిళ లిఫ్‌షిట్జ్ వెల్లడి
- భూగర్భంలో సాలెగూళ్లలాంటి సొరంగాలు ఉన్నాయి
- మేము వెళ్లేసరికి డాక్టర్లు, వైద్య సిబ్బంది అక్కడున్నారు
- తాము ఖురాన్‌ను విశ్వసిస్తామని, ఎలాంటి హాని కలిగించబోమంటూ మిలిటెంట్లు మాతో చెప్పారు.

2

# హస్తినలో వ్యూహం

- అమిత్ షా పవన్ ల మేలు కలయిక
- గెలుపు కోసం బిజెపి జనసేనల కసరత్తు
- ముందే చెప్పిన జనసూర్య శ్రీ
- ఆంధ్రప్రదేశ్ లో కూడా తెలంగాణ తరహాలో పొత్తు?



**ఢిల్లీ అక్టోబర్ 25 (జన సూర్య శ్రీ)**

ప్రస్తుతం తెలంగాణలో బిఆర్ఎస్, కాంగ్రెస్ లు ఎత్తుకు పైఎత్తులు వేస్తూ గెలుపోటముల పై బేరీజు వేస్తూ ఒకరిపై ఒకరు విమర్శ, ప్రతి విమర్శ లు చేసుకుంటూ ఎవరి పద్ధతిలో వారు దూసుకు వెళుతున్న విషయం తెలిసిందే. అయితే బిజెపి సంపూర్ణ సామాజిక న్యాయం పాటిస్తూ ఆచి చూచి అడుగులు వేస్తూ తనదైన విధానంలో వ్యూహం రచిస్తోందని చెప్పవచ్చు. సంపూర్ణ గెలుపు కోసం ఒక్కొక్క అవకాశాన్ని చేజిక్కించుకుంటూ జాగ్రత్తగా ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగానే బుధవారం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అమిత్ షాతో ఢిల్లీలో భేటీ అయ్యారు. దీనివల్ల బిజెపి,జనసేనలు తెలంగాణలో పొత్తు ఖాయమని తెలుస్తోంది.(జనసూర్య శ్రీ ముందే చెప్పింది) తెలంగాణలో సేనానిని కలుపుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల పై ఆరా తీస్తే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 15 లక్షల పైగా ఉన్న కాపు, బలిజ సామాజిక వర్గం ఓట్లు కలిసి వస్తాయి. -మిగతా3లో

జనసూర్య శ్రీ

**కావలెను**

విశేష జనాదరణ పొందుతున్న జనసూర్య దినపత్రిక ఆంధ్రప్రదేశ్ / తెలంగాణాలలో జిల్లాల వారిగా పనిచేయుటకు బ్యూరో ఇన్‌చార్జ్‌లు, స్టాఫ్ రిపోర్టర్లు, మండల స్థాయి విలేకర్లు కావలెను.

అర్హత : పత్రికారంగంలో అనుభవము, సామాజిక అవగాహన, తెలుగు బాషపై పట్టు, విషయ సేకరణలో మెలుకువలు కలిగి ఉండవలెను.

సంప్రదించండి : 9494444860

# బంధించారు.. కర్రలతో కొట్టారు

**టెల్ అవీవ్:** 17 రోజులుగా తమ చెరలో ఉన్న యోచెవ్డ్ లిఫ్‌షిట్జ్(85), నురిట్ కూపర్(79) అనే ఇద్దరు మహిళలను హమాస్ మిలిటెంట్లు సోమవారం విడుదల చేశారు. మానవతా దృక్పథంతోపాటు వృద్ధాప్యంలో ఉన్న వారిద్దరి అనారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని విడుదల చేసినట్లు తెలిపారు. స్నేహితులైన వారిద్దరూ ఇజ్రాయెల్-గాజా సరిహద్దు లోని కిబుట్జ్ నిర్ ఓజ్ నివాసితులు. మంగళవారం టెల్ అవీవ్‌కు చేరుకున్నారు. మిలిటెంట్ల అధీనంలో తనకు ఎదురైన అనుభవాలను యోచెవెడ్ లిఫ్‌షిట్జ్ మీడియాతో పంచుకున్నారు. 'ఈ నెల 7న మిలిటెంట్లు నన్ను బంధించారు. మోటార్‌బైక్ ఎక్కించుకొని తీసుకెళ్లారు. ప్రతిఘటించినందుకు కర్రలతో కొట్టారు. రోదించినా పట్టించుకోలేదు. గాజాకు బలవంతంగా తరలించారు. ఒక సొరంగంలోకి తీసుకెళ్లారు. భూగర్భంలో సాలెగూళ్లలాంటి



సొరంగాలు ఉన్నాయి. మేము వెళ్లేసరికి డాక్టర్లు, వైద్య సిబ్బంది అక్కడున్నారు. తాము ఖురాన్‌ను విశ్వసిస్తామని, ఎలాంటి హాని కలిగించబోమంటూ మిలిటెంట్లు మాతో చెప్పారు. డాక్టర్లు మాకు వైద్య సేవలు అందించారు. కావాల్సిన ఔషధాలు ఇచ్చారు. సొరంగాలు తడిగా, తేమగా ఉన్నాయి. అక్కడ పారిశుధ్య సౌకర్యాలు ఫరవాలేదు. మాకు ఎలాంటి అస్వస్థత కలగలేదు. పరుపులపై నిద్రించాం. మిలిటెంట్లు మొదట్లో గాజాకు తీసుకెళ్లేటప్పుడు హింసించినా అక్కడికి వెళ్లిన తర్వాత మమ్మల్ని బాగా చూసుకున్నారు. ఇజ్రాయెల్%--%గాజా సరిహద్దులో నిర్మించిన రక్షణ కంచె గురించి చెప్పాలి. లక్షల డాలర్లు ఖర్చుచేసి ఇజ్రాయెల్ సైన్యం ఈ నిర్మించిన ఈ కంచెతో ఉపయోగం శూన్యం. దేశానికి అది ఏమాత్రం రక్షణ క ల్పించడం లేదు. అత్యంత ఖరీదైన ఈ ఫెన్సింగ్‌ను మిలిటెంట్లు సులభంగా ధ్వంసం చేసి వచ్చి, మమ్మల్ని అపహరించారు. హమాస్ నుంచి ఎదురవుతున్న ముప్పును ఇజ్రాయెల్ సీరియస్‌గా తీసుకోవడం లేదు' అని లిఫ్‌షిట్జ్‌ఆక్షేపించారు. లిఫ్‌షిట్జ్, నురిట్ కూపర్ భర్తలు ఇంకా హమాస్ వద్ద బందీలుగా ఉన్నారు.

## ద్వారక ఆలయంలో ముఖేశ్ అంబానీ ప్రత్యేక పూజలు

**దేవ్ భూమిని దర్శించుకున్న ముఖేశ్ అంబానీ**

**కుమారుడు అనంత్ తో కలిసి స్వామి వారికి ప్రత్యేక పూజలు**

**తీర్థ ప్రసాదాలను అందజేసిన ఆలయ అర్చకులు**

రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ ద్వారకలోని దేవ్ భూమిని దర్శించుకున్నారు. శ్రీకృష్ణుడి ఆలయంలో



ప్రత్యేక పూజలు నిర్వహించారు. ద్వారకాధీశుని పాదాలకు నమస్కరించి ప్రత్యేక పూజలు చేశారు. తన కుమారుడు అనంత్ అంబానీతో కలసి ఆయన స్వామి వారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ముఖేశ్, అనంత్ అంబానీలను ఆలయ నిర్వాహకులు శాలువాలు కప్పి స్వాగతించారు. దర్శనానంతరం అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## మెక్‌డోనాల్డ్స్ హ్యాపీ మీల్ ఆర్డర్ చేస్తున్నారా ? ఈ మహిళ షాకింగ్ అనుభవం తెలిస్తే..!

ఫాస్ట్ ఫుడ్ దిగ్గజం మెక్‌డోనాల్డ్స్‌లో యూకేకు చెందిన మహిళకు చేదు అనుభవం ఎదురైంది. తన ఇద్దరు చిన్నారుల కోసం మెక్‌డొనాల్డ్స్‌లో హ్యాపీ మీల్‌ను ఆర్డర్ చేసింది. బిడ్డల ఆకలి తీర్చాలన్న ఆమె ఆరాటం కాస్తా ప్యాకెట్ విప్పిన చూసాక ఆవిరైపోయింది. ఇంతకీ ఏం జరిగిందో తెలియాలంటే.. ఈ స్టోరీ చదవాల్సిందే. గెమ్మా కిర్క్-బోనర్ ఇంగ్లాండ్‌లోని బారో-ఇన్-ఫర్నెస్‌లోని మెక్‌డొనాల్డ్స్ రెస్టారెంట్ నుండి పిల్లల హ్యాపీ మీల్‌ను కొనుగోలు చేసింది. రెండు ఫిష్ ఫింగర్ హ్యాపీ మీల్స్‌ను ఇంటికి తీసుకెళ్లింది. ఒక ప్యాకెట్ విప్పి పెద్దకుమారుడు జాక్సన్(3)కి ఇచ్చింది. మరో మీల్ ఓపెన్ చేసిన ఏడాది వయస్సున్న చిన్న కుమారుడు కాలేబ్‌కు తినిపించాలని ప్రయత్నిస్తుండగా అందులో కాల్చి పారేసిన సిగరెట్ పీక, బూడిదను గమనించింది. దీంతో ఒక్కసారిగా ఉలిక్కి పడింది. చిన్న పిల్లాడికి తినిపిస్తూ తాను చూశాను గనుక సరిపోయింది.. అదే పెద్దవాడు చూడకుండా తినేసి ఉంటే అన్న ఆలోచనే ఆమెలో అసహ్యాన్ని, ఆందోళననూ రేపింది. మరొకరికి తనలాంటి అనుభవం ఎదురు కాకూడదంటూ ఈ విషయాన్ని ఫోటోతో సహా ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేసింది. సిగరెట్ పీక, బూడిదతో ఇపుడు



అదనపు రుచి అంటూ తన ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. అంతేకాదు దీనిపై ఫిర్యాదు చేయబోగా డాల్టన్ రోడ్‌లోని మెక్‌డొనాల్డ్స్ బ్రాంచ్ మేనేజర్ కటువుగా మాట్లాడి ఫోన్ పెట్టేశాడని కూడా పేర్కొంది. ఈ వ్యవహారంలో తనకు న్యాయం కావాలని, కంపెనీ క్షమాపణ చెప్పాలని కోరుతోంది. దీనిపై స్పందించిన ఫ్రాంచైజీ కస్టమర్ల సంతృప్తి, ఆహార భద్రతే తమకు తొలి ప్రాధాన్యమని వెల్లడించింది. ఈ విషయాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపింది.

# కొత్త పాస్‌పోర్ట్‌లు వచ్చేస్తున్నాయ్..

దేశంలో అన్ని వ్యవస్థలూ డిజిటల్ వైపు పయనిస్తున్నాయి. ఇదే ఒరవడిలో కొత్త పాస్‌పోర్ట్‌లు వచ్చేస్తున్నాయి. పాస్‌పోర్ట్ సేవా ప్రోగ్రామ్ 2.0 కింద కొత్త ఈ-పాస్‌పోర్ట్‌లను ఏడాది చివరి నాటికి ప్రవేశపెట్టడం ద్వారా గణనీయమైన డిజిటల్ మార్పునకు నాంది పలికేందుకు భారత్ సిద్ధమైంది. కొత్త ఈ-పాస్‌పోర్ట్‌లకు సంబంధించిన విశేషాలు ఇక్కడ తెలుసుకుందాం..

**ఇంటిగ్రేటెడ్ చిప్**

కొత్త ఈ-పాస్‌పోర్ట్ ఇంటిగ్రేటెడ్ చిప్‌తో వస్తుంది. సంబంధిత వ్యక్తికి చెందిన బయోమెట్రిక్ డేటా (ఫొటోగ్రాఫ్, వేలిముద్రలు) ఇందులో నిక్షిప్తమై ఉంటాయి. దీని వల్ల భద్రత మెరుగుపడుతుందని, అంతర్జాతీయ సరిహద్దుల్లో పాస్‌పోర్టులను నకిలీ చేయడం కష్టతరం అవుతుందని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తెలిపారు. దీనికి సంబంధించి గత జూన్‌లో విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ట్వీట్ చేసింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దృష్టికి అనుగుణంగా 'ఈజ్ ఆఫ్ లివింగ్'ని మెరుగుపరిచే లక్ష్యంతో విదేశాంగ మంత్రి జైశంకర్ ఈ చొరవ తీసుకున్నట్లు పేర్కొంది. ఈజ్‌ని విపులీకరిస్తే.. E అంటే డిజిటల్ వ్యవస్థను ఉపయోగించి పౌరులకు మెరుగైన పాస్‌పోర్ట్ సేవలు




అందించడం, A అంటే కృత్రిమ మేధస్సు ఆధారిత సేవా డెలివరీ, S అంటే చిప్‌తో కూడిన ఈ-పాస్‌పోర్ట్‌లను ఉపయోగించి సులభతరమైన విదేశీ ప్రయాణం, E అంటే మెరుగుపరచబడిన డేటా భద్రత.

ప్రభుత్వ 'డిజిటల్ ఇండియా' లక్ష్యంలో పాస్‌పోర్ట్ సేవా కార్యక్రమం గణనీయమైన పాత్ర పోషిస్తోందని జైశంకర్ అన్నారు. ఇందులో భాగంగానే mPassport పోలీస్ యాప్, mPassport సేవా మొబైల్ యాప్, డిజీలాకర్‌తో పాస్‌పోర్ట్ సేవా కార్యక్రమాన్ని అనుసంధానించడం వంటి మైలురాళ్లు సాధించినట్లు ఆయన పేర్కొన్నారు.


**మొదట ఫిన్లాండ్‌లో..**

అవాంతరాలు లేని అంతర్జాతీయ ప్రయాణ అనుభవాన్ని అందించడానికి డిజిటల్ పాస్‌పోర్ట్‌లను ప్రారంభించిన మొదటి దేశంగా ఫిన్లాండ్ అవతరించింది. ఆ దేశ ప్రయాణికులు భౌతిక పాస్‌పోర్ట్‌లకు బదులుగా ఈ-పాస్‌పోర్ట్‌లను ఉపయోగించి యూకేకి ప్రయాణించవచ్చు. ఫిన్లాండ్ మాదిరిగానే యూకే, యూఎస్, దక్షిణ కొరియా, పోలాండ్ కూడా డిజిటల్ పాస్‌పోర్ట్ ప్రాజెక్ట్‌లపై పని చేస్తున్నాయని ఒక నివేదిక తెలిపింది.

# సై అంటే సై అంటున్న భార్యాభర్తలు

2023 రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలలోదాంతా రామ్‌గఢ్ నియోజకవర్గం ఎన్నికలు ఆసక్తికరమైన రాజకీయ పోరుకు తెర తీయ నున్నాయి. రెండు వేర్వేరు పార్టీలనుంచి భార్యా భర్తలు ఈ సారి ఎ?న్నికల బరిలోకి నిలవనున్నారు. దంతా రామ్‌గఢ్‌లో భర్తపై భార్య పోటీ చేసే అవకాశం ఉందనే ఊహాగానాలు జోరుగా వినిపిస్తున్నాయి. ఎంతోకాలంగా కాంగ్రెస్ పార్టీ సేవలు చేసినా ఫలితం లేదని భావించిన భార్య ప్రత్యర్థి పార్టీని పోటీకి ఎంచుకోగా, కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న భర్త అదే నియోజకవర్గం నుంచి పోటీకి సిద్ధమవుతున్నారు. దీంతో భార్యా భర్తల మధ్య పోరులో గెలుపెవరిది అనేది ఆసక్తికరంగా మారింది. పీసీసీ మాజీ చీఫ్, ఏడుసార్లు ఎమ్మెల్యే నారాయణ్ సింగ్ కుమారుడు వీరేంద్ర సింగ్ కుటుంబం కాంగ్రెస్‌లో చిర కాలంగా కొనసాగుతోంది. కానీ వీరేంద్ర సింగ్ భార్య రీటా సింగ్ ఈ ఏడాది ఆగస్టులో జననాయక్ జనతా పార్టీ (జెజెపి)లో చేరారు. దీన్ని అవకాశం తీసుకున్న జేజేపీ రీటా సింగ్‌ను అభ్యర్థిగా ప్రకటించడంతో ఆసక్తికర పోరుకు రంగం సిద్ధమైనట్లైంది. అటు కాంగ్రెస్ నాయకత్వం కూడా దాంతా రాంగఢ్ సిట్టింగ్ ఎమ్మెల్యే వీరేంద్ర సింగ్‌నే మరోమారు బరిలో దింపాలని యోచిస్తున్నట్టు తెలుస్తోంది.

అయితే 2018 అసెంబ్లీ ఎన్నికలకు ముందు దంతా రామ్‌గఢ్ నియోజకవర్గం నుండి పోటీ చేయాలని రీటా భావించి భంగపడ్డారు.ఇక్కడ పోటీకి పార్టీ ఆమె భర్తను ఎంపిక చేయడంతో మౌనం వహించారు. కానీ రాజకీయాల్లో





ఎదగాలని భావిస్తున్న రీటా కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వంతో సంప్రదింపులు జరిపారు. ఫలితం లేకపోవడంతో ఆమె కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పి జేజేపీలో చేరి మరీ దాంతా రామ్ గఢ్ టికెట్ సంపాదించారు. తాను మనసు చెప్పిందే చేశాను. ఇన్నాళ్లుగా ప్రజలతోనే ఉన్నా.. వారి ప్రతీ ఆపదలోనూ, అవసరమైనప్పుడల్లా వారికి అండగా ఉన్నాను అని చెప్పారు రీటా. అందుకే తన నిర్ణయాన్ని ప్రజలు అంగీకరించి, ?మద్దతిస్తారనే విశ్వాసాన్ని ప్రకటించారు. తన విజయంపై నమ్మకం ఉందని రీటా వ్యాఖ్యానించారు. మరోవైపు ఈ నియోజకవర్గంలో పార్టీ సీటు మళ్లీ తనకే దక్కుతుందనే ఆశాభావంతో ఉన్నారు వీరేంద్ర సింగ్. జేజేపీ ఆమెను (రీటాను) రంగంలోకి దింపింది, ఈ నేపథ్యంలో తనకు సీట్ లభిస్తే తమ మధ్య ప్రత్యక్ష పోరు తప్పదన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ-జేజేపీ కూటమి హర్యానాలో విజయం సాధించిన జేజేపీ ఇపుడు రాజస్థాన్‌లో కూడా ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతోంది.

**రీటా సింగ్ రాజకీయ ప్రస్థానం**

రాజస్థాన్ రాజకీయాల్లో చాలా చురుకుగా ఉండే రీటా 1995లో తొలిసారిగా దంతారామ్‌గఢ్ పంచాయతీ సమితి సభ్యురాలిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత ఆమె ప్రధాన్ ఎన్నికల్లో రెండు ఓట్ల తేడాతో ఓడిపోయారు. 2010లో సికార్ జిల్లా పరిషత్ సభ్యుని ఎన్నికలో పోటీ చేసి 2015 వరకు సికార్ జిల్లా అధ్యక్షురాలిగా కొనసాగారు. 2014లో సచిన్ పైలట్ పీసీసీ చీఫ్‌గా ఉన్న సమయంలో రీటా సింగ్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. ఇప్పుడు రాజస్థాన్‌లో జేజేపీ మహిళా మోర్చా అధ్యక్ష పదవిని రీటా సింగ్‌కు అప్పగించడం విశేషం. కాగా 2018లో దాంతా రామ్ గఢ్ నియోజకవర్గం ఎన్నికల్లో పోటీ చేయనని నారాయణ్ సింగ్ ప్రకటించడంతో వీరేంద్ర సింగ్‌కు కాంగ్రెస్ టికెట్ లభించింది. నారాయణ్ సింగ్ 1972, 1980, 1985, 1993, 1998, 2003 , 2013లో ఏడుసార్లు గెలిచారు. నవంబర్ 25న రాజస్థాన్ లో పోలింగ్ జరగనుంది. ఫలితాలు డిసెంబర్ 3న వెల్లడికానున్నాయి.

## వంగాల స్వామి గౌడ్ అకాల మరణం



ప్రముఖ రాజకీయ నాయకుడు సామాజిక ఉద్యమకారుడు చాలా కాలం బీసీ సంఘాలలో పని చేసి వారి హక్కుల సాధన కోసం పోరాటం చేసిన గొప్ప బీసీ నాయకుడు ఎవరికి తలవంచని వ్యక్తిత్వం కలిగిన మంచి మనిషి శ్రీ వంగాల స్వామి గౌడ్ గారు ఈరోజు అకాల మరణం చెందడం బీసీలకు తీరని లోటు అని వారి ఆత్మకు శాంతి చేకూరాలని బీసీ సంక్షేమ సంఘం నుండి శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబానికి బీసీ సంక్షేమ సంఘం నల్లగొండ నుండి ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలియజేస్తున్నాము, అధ్యక్షులు చక్రహరి రామరాజు మరియు ఈ సంతాప కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు కంది సూర్యనారాయణ కాశయ్య గౌడ్ కుడుదల ఎల్లంరాజు సాయిబాబా తదితర బీసీ నాయకులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు

## ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్‌పై ఇజ్రాయెల్ ఆగ్రహం

ఇజ్రాయెల్- హమాస్ మధ్య యుద్ధం మొదలై ఇప్పటికే 19 రోజులు దాటింది. ఈ దాడుల్లో మృతుల సంఖ్య ఏడువేలు దాటింది. ప్రపంచమంతా ఈ యుద్ధాన్ని గమనిస్తోంది. ఐక్యరాజ్య సమితి (యూఎన్ఓ)లో కూడా ఈ యుద్ధంపై చర్చలు జరుగుతున్నాయి. వీటినడుమ ఇజ్రాయెల్ రాయబారి గిలాడ్ ఎర్డాన్ ఐక్యరాజ్యసమితి



సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నారులు, మహిళలు, వృద్ధులపై హమాస్ సాగిస్తున్న దారుణాలపై ఆంటోనియో గుటెర్రెస్ ఉపేక్ష వహిస్తున్నట్టు కనిపిస్తున్నారని, అందుకే ఆయన ఐక్యరాజ్యసమితికి నాయకత్వం వహించడానికి తగినవారు కాదని ఎర్డాన్ ఆరోపించారు. ఆయన వెంటనే రాజీనామా చేయాలన్నారు. ఇజ్రాయెల్, యూదు ప్రజలపై దురాగతాలకు తెగబడుతున్న వారిపై సానుభూతి తెలిపేవారితో తాను మాట్లాడటంలో అర్థం లేదని అన్నారు. కాగా ఈ వ్యాఖ్యలపై స్పందించిన ఆంటోనియో గుటెర్రెస్ మాట్లాడుతూ ఇజ్రాయెల్ అంతర్జాతీయ మానవతా చట్టాలను ఉల్లంఘించిందని ఆరోపిస్తూ, హమాస్ ఎటువంటి కారణం లేకుండా దాడులు చేసి ఉండదని తెలుసుకోవడం కూడా ముఖ్యమేనని అన్నారు. పాలస్తీనా ప్రజలు 56 ఏళ్లుగా దురాక్రమణలను ఎదుర్కొంటున్నారని, అయినప్పటికీ హమాస్ దాడులను సమర్థించలేమని కూడా ఆయన అన్నారు.

## రాముడిని ఇంకా ఎన్ని సార్లు వాడుకుంటారు?

రాజకీయ లబ్ధి కోసం శ్రీరాముడిని బీజేపీ వాడుకుంటోందని కేంద్ర మాజీ మంత్రి, రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబాల్ విమర్శించారు. రాముడిని వాడుకుంటున్నారే కాని... రాముడిలో ఉన్న సద్గుణాలు బీజేపీలో ఏమాత్రం కనిపించడం లేదని ఆయన అన్నారు. ఇంకెంత కాలం రాముడిని వాడుకుంటారని



ప్రధాని మోదీని ఉద్దేశించి సిబాల్ ప్రశ్నించారు. త్వరలోనే అయోధ్యలోని రామాలయంలోకి శ్రీరాముడు రాబోతున్నాడని... వచ్చే శ్రీరామ నవమికి ఆలయంలో జరిగే పూజలు ప్రపంచానికి ఆనందాన్ని కలిగిస్తాయని మోదీ ట్వీట్ చేశారు. దీనికి సమాధానంగా కపిల్ సిబాల్ విమర్శలు గుప్పించారు. రాముడిలోని కరుణ, ప్రేమ, విధేయత, ధైర్యసాహసాలు, శౌర్యం మీలో కనిపించవని... ఆయన సద్గుణాలను మీరు ఎందుకు స్వీకరించరని ప్రశ్నించారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలేది లేదు!

**బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి జాఫర్ ఇస్లాం**

**డబుల్ ఇంజిన్ సర్కార్‌తో తెలంగాణ అభివృద్ధి అన్న జాఫర్ ఇస్లాం**

**బీఆర్ఎస్, మజ్లిస్... కాంగ్రెస్ బీటీమ్ అని విమర్శ**

**కవిత కేసులో విచారణ జరుగుతోందన్న జాఫర్ ఇస్లాం**



బీఆర్ఎస్‌కు బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి జాఫర్ ఇస్లాం కొత్త అర్థం చెప్పారు. బీఆర్ఎస్ అంటే భ్రష్టాచార్ రిస్తేదార్ పార్టీ అని విమర్శలు గుప్పించారు. బుధవారం జాఫర్ మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం తమ పార్టీ సీరియస్‌గా పని చేస్తోందన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కుటుంబం, అవినీతి గురించే బీఆర్ఎస్, మజ్లిస్, కాంగ్రెస్ పార్టీలు ఆలోచిస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి బీజేపీ అండగా నిలిచిందన్నారు. ఇక్కడ ప్రజల అభ్యున్నతి కోసం తెలంగాణకు మద్దతు ఇస్తున్నామన్నారు. కానీ రాష్ట్రంలో మాత్రం బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ఒకే కుటుంబానికి లబ్ది చేకూరుతోందన్నారు. కాంగ్రెస్ అంటేనే అవినీతి పార్టీ అని ఆరోపించారు. మజ్లిస్, బీఆర్ఎస్ పార్టీలు ఆ పార్టీకి బీ-టీమ్‌గా పని చేస్తున్నాయన్నారు. యూపీఏకు బీఆర్ఎస్ ఎక్స్‌ట్రా ప్లేయర్‌గా పని చేస్తోందన్నారు. ఈ పార్టీలన్నీ అవినీతి చేయడానికే పనిచేస్తాయని, కర్ణాటకలో భారీగా డబ్బు పట్టుకుంటున్నారని, ఆ డబ్బు కాంగ్రెస్ పార్టీ నేత వద్దే దొరికిందని అన్నారు. దొరికింది కొంత మాత్రమేనని.. వేల కోట్ల రూపాయల లింక్ దొరికిందని అన్నారు. కర్ణాటక నుంచి ఎన్నికలు జరుగుతున్న అన్ని రాష్ట్రాలకు డబ్బు పంపుతున్నారని ఆరోపించారు. కర్ణాటక కాంగ్రెస్ పార్టీకి ఏటీఎంగా మారిందన్నారు. ఏజెన్సీని పెట్టుకుని డబ్బు పెంచేందుకు ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కర్ణాటక నుంచి తమిళనాడుకు, అక్కడి నుంచి తమిళనాడు ప్రభుత్వం సహకారంతో తెలంగాణకు కాంగ్రెస్ స్లీపర్ సెల్ ద్వారా డబ్బులు చేరుతున్నాయన్నారు. బీజేపీ డబ్బుతో పనిచేయడం లేదని, కార్యకర్తలు కష్టపడి పనిచేసి అధికారంలోకి తీసుకు వస్తారని జాఫర్ ఇస్లాం అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బలిదానాలు చేసిన వారి ఆశయాలను గుర్తు చేసుకుంటూ వచ్చే ఎన్నికల్లో ఓటేయాలన్నారు. మద్యం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అవినీతిపై విచారణ జరుగుతోందని, ఈ విచారణ ఎట్టిపరిస్థితుల్లోనూ ఆగదన్నారు. అవినీతికి పాల్పడిన కవితను వదిలేది లేదన్నారు.

# నీతి ఆయోగ్ సహకారంతో రాష్ట్ర ప్లాన్ తయారీ

-మొదటి పేజి తరువాయి

దేశంలోని పౌరులు ఎదుర్కొంటు న్న సమస్యలకు శాశ్వత పరిష్కారాలు అందజేసి, వారికి సాధికారత కల్పించడంతో పాటు ఆధునిక భారతదేశ నిర్మాణానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్-2047 కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం అమల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం జాతీయ పురోగతిపైనే కాకుండా ప్రాంతీయ ఆకాంక్షలపై కూడా దృష్టి సారించిందన్నారు. అందుకు అనుగుణంగా రాష్ట్ర విజన్ ప్లాన్ %--% 2047 ను రూపొందించేందుకు రాష్ట్ర అధికారులకు అవసరమైన శిక్షణను నీతి ఆయోగ్ అందిస్తున్న ట్లు ఆమె తెలిపారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ వర్క్ షాపును రాష్ట్ర అధికారులు అంతా సద్వినియోగం చేసుకుని సమగ్రమైన స్టేట్ విజన్ ప్లాన్ %--% 2047 ను సాధ్యమైనంత త్వరగా రూపొందించాలని ఆమె కోరారు. రాష్ట్ర ప్రణాళికా శాఖ కార్యదర్శి ఎం.గిరిజాశంకర్ మాట్లాడుతూ వికసిత్ భారత్-2047 కార్యక్రమం అమల్లో భాగంగా రాష్ట్రంలో ప్రాథమిక, ద్వితీయ, సామాజిక రంగాల్లో వ్యూహాత్మమైన వృద్ధిని సాధించేందుకు అవసరమైన దృక్కోణ ప్రణాళికలను రూపొందించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రాథమిక రంగానికి సంబందించి వ్యవసాయం, పశుసంవర్థకం, డైరీ, ఫిషరీస్, ఉద్యానవనం, సెరికల్చర్, మార్కెటింగ్, కో-ఆపరేటివ్, అటవీ, జలవనరులు, భూగర్భ జలాలు, మైనర్ ఇరిగేషన్, కమాండ్ ఏరియా అభివృద్ధి అంశాలపై వ్యూహాత్మమైన వృద్ధిని సాధించేందుకు అవసరమైన దృక్కోణ ప్రణాళికలను



రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా ద్వితీయ రంగానికి సంబంధించి ఇంధనం, రవాణా, ఐ.టి., టూరిజం, పరిశ్రమలు, మౌలిక వసతుల కల్పన, పెట్టుబడులు, ఫుడ్ ప్రాసెసింగ్, మైనింగ్, హ్యాడ్లూమ్ %ఁ% టెక్స్ టైల్స్, గృహ నిర్మాణం, టిడ్కో తదితర అంశాలపై మరియు సామాజిక రంగం అభివృద్ధిలో భాగంగా విద్య, వైద్య, ఆరోగ్యం, స్త్రీ, శిశు, వికలాంగులు, వృద్దుల సంక్షేమం మరియు పౌర సరఫరాలకు సంబంధించిన సమగ్ర ప్రణాళికలను రూపొందిస్తు న్నామని, అందుకు అవసరమైన మార్గదర్శకాలను, సూచనలను, సలహాలను, శిక్షణను అందజేయా లని నీతి ఆయోగ్ అధికారులను ఆయన కోరారు. తొలి రోజు వర్కుషాపులో భాగంగా ఉదయం సామాజిక రంగానికి సంబందించి వైద్య, ఆరోగ్యం, స్త్రీ, శిశు , వికలాంగులు, వృద్దుల సంక్షేమం, పౌర సరఫరాలు అంశాలపై మరియు మధ్యాహ్నం నుండి ప్రాథమిక రంగానికి సంబంధించి వ్యవసాయం, పశుసంవర్ధకం, డైరీ, ఫిషరీస్, ఉద్యానవనం, సెరికల్చర్, మార్కెటింగ్, కో-ఆపరేటివ్, అటవీ, జలవనరులు, భూగర్భ జలాలు, మైనర్ ఇరిగేషన్, కమాండ్ ఏరియా అభివృద్ధి అంశాలపై సుదీర చర్చలు జరిగాయి. రాష్ట్రంలో ఆయా రంగాల వారీగా ఉన్న బలాలు, బలహీనతలు, అవకాశాలు, సవాళ్లకు సంబంధించి శాఖల అధికారులు నీతి ఆయోగ్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. రంగాల వారీగా ఉన్న బలహీనతలను అధిగమించేందుకు, సవాళ్లను ఎదుర్కొనేందుకు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకునేందుకు నీతి ఆయోగ్ అధికారులు రాష్ట్ర అధికారులకు సూచనలు, సలహాలు అందజేశారు. రాష్ట్ర ప్రణాళికా శాఖ కార్యదర్శి ఎం.గిరిజాశంకర్, రాష్ట్ర ఆరోగ్య శాఖ కమిషనర్ జె.నివాస్, రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి జి.జయలక్ష్మి, ఆరోగ్యశ్రీ ట్రస్టు సి.ఇ.ఓ. హరీంధర్ ప్రసాద్, రాష్ట్ర వైద్య విద్య డైరెక్టర్ డా.నర్సింహం, పౌర సరఫరాల శాఖ అదనపు సంచాలకులు కె.రంగకుమారి తదితరులతో పాటు నీతి ఆయోగ్ సలహాదారులు సిహెచ్. పార్థసారధి రెడ్డి, పబ్లిక్ పాలసీ నిపుణులు అమ్రిత్ పాల్ కౌర్, సీనియర్ కన్సెల్టెంట్ శైలీ మణికర్, పర్యవేక్షణ %ఁ% మూల్యాంకన నిపుణులు బిప్లవ్ నంది, బోస్టన్ కన్సల్టెంట్ గ్రూపు డైరెక్టర్ అంకష్ వథేరా తదితరులు ఈ వర్కుషాపులో పాల్గొన్నారు.

# చంద్రబాబు ఎప్పుడూ ప్రజల కోసమే ఆలోచించేవారు

-మొదటి పేజి తరువాయి

చేసుకుంటారని భావిస్తున్నా. రాజకీయాలు చేసేందుకు నేను ఇక్కడకు రాలేదు. నిజం గెలవాలి అని చెప్పేందుకే వచ్చాను. ఈ పోరాటం నాది మాత్రమే కాదు.. ప్రజలందరిదీ. యువతకు ఉద్యోగాలు కల్పించాలని చంద్రబాబు నిత్యం ఆలోచించేవారు. సరైన రోడ్లు లేని ప్రాంతంలో రాళ్లురప్పల మధ్య హైటెక్ సిటీ ఏంటని? నిర్మాణ సమయంలో అందరూ హేళన చేశారు. అయినా పట్టించుకోకుండా చిత్తశుద్ధితో పనిచేసి లక్షల మంది ఐటీ ఉద్యోగుల కుటుంబాల్లో సంతోషం నింపారు" అని అన్నారు.

స్కిల్, రింగ్‌రోడ్, ఫైబర్‌నెట్ కేసుల్లో ఆధారాలు ఉన్నాయా? అని నారా భువనేశ్వరి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రాభివృద్ధి కోసం ఐదేళ్ల పాటు చంద్రబాబు ఎంతో కష్టపడ్డారని గుర్తు చేశారు. పుంగనూరులో సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న టీడీపీ కార్యకర్తలపై దాడి చేశారని ఆరోపించారు. లోకేశ్ చేపట్టిన పాదయాత్రను ఆపేందుకు అన్ని రకాలుగా ప్రయత్నించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్ని చేసినా అధికార పార్టీ ఏమీ చేయలేకపోయిందని చెప్పారు. "ఎన్నికల ముందు అరెస్టు చేసి చంద్రబాబును మానసికంగా దెబ్బతిస్తే, టీడీపీ చెల్లాచెదురవుతుందని వైసీపీ నేతలు అనుకుంటారు. కానీ



చంద్రబాబు చాలా స్ట్రాంగ్ పర్సనాలిటీ, ఆయన్ను ఏమీ చేయలేరు. చంద్రబాబును అరెస్టు చేస్తే అన్ని వర్గాల ప్రజలూ రోడ్లపైకి వచ్చి మద్దతిచ్చారు. ఆయనపై ప్రజలకు ఎంతో నమ్మకం ఉంది" అని అన్నారు. కాగా, ఈ రోజు ఉదయం టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ విగ్రహానికి నారా భువనేశ్వరి పూలమాల వేసి 'నిజం గెలవాలి' బస్సు యాత్రను ప్రారంభించారు. చంద్రబాబు అరెస్టుతో ఆవేదన చెంది మరణించిన టీడీపీ కార్యకర్తలు, అభిమానుల ఇళ్లకు వెళ్లి బాధిత కుటుంబీకులను పరామర్శించారు.

**నిజం గెలవాలి యాత్రలో ఎన్టీఆర్ ను గుర్తుచేసుకున్న వైనం**

ఎంత కష్టమైనా సరే నిజాయతీని వీడొద్దని, తెలుగు వారి ఉన్నతికి పాటుపడాలని తన తండ్రి స్వర్గీయ ఎన్టీఆర్ చెప్పారని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. బుధవారం నారావారిపల్లెలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించాక నారా భువనేశ్వరి నిజం గెలవాలి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలుగు జాతి అభ్యున్నతికి ఎన్టీఆర్ తన జీవితాన్నే అంకితం చేశారని గుర్తుచేశారు. ఎల్లప్పుడూ సత్య మార్గంలోనే నడవాలని, ఎన్ని కష్టాలు ఎదురైనా సరే దారిమార్చుకోవద్దని చెప్పారని వివరించారు.

ఎన్టీఆర్ బాటలోనే నడుస్తూ తెలుగు జాతి సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం చంద్రబాబు పాటుపడుతున్నారని భువనేశ్వరి వివరించారు. అలాంటి వ్యక్తిని అన్యాయంగా జైలులో పెట్టారని, 47 రోజులుగా బంధించి ఉంచారని చెప్పారు. ఈ పరిస్థితుల్లో చంద్రబాబుకు అండగా నిలిచిన వారిని, ఆయన జైలు పాలవడం తట్టుకోలేక చనిపోయిన వారి కుటుంబాలను పరామర్శించేందుకు యాత్ర మొదలు పెట్టానని చెప్పారు. మద్దతుదారులను కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసేందుకు చేస్తున్న ప్రయత్నాన్ని ప్రజలు ఆశీర్వదించాలని భువనేశ్వరి ట్వీట్ చేశారు.

# సామాజిక భేరి మోగించబోతున్నాం

-మొదటి పేజి తరువాయి

టీడీపీ తరపున నారా భువనేశ్వరి చేపట్ట తలపెట్టిన 'నిజం గెలవాలి' యాత్రపై మంత్రి వ్యంగ్యాత్మక విమర్శలు చేశారు. "నిజం గెలవాలి అని కాకుండా వారు పాప పరిహార యాత్ర చేస్తే బాగుందు. ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచినప్పటి నుంచి చేసిన పాపాలకు పరిహారం చేసేలా యాత్ర చేయాలి. చంద్రబాబు నలభై ఏళ్ల రాజకీయ జీవితం గురించి భువనేశ్వరి ప్రజలకు వివరించాలి. మీ నాన్నకు (దివంగత ఎన్టీఆర్) ఎలా వెన్నుపోటు పొడిచారో మీకే బాగ తెలుసు, కాబట్టి ఆ నిజాలు చెప్పాలి. రెండు ఎకరాల నుంచి రెండు లక్షల కోట్లు ఎలా సంపాదించారో చెప్పాలి. నిజం గెలిచింది కాబట్టే చంద్రబాబు జైల్లో ఉన్నారు. పాపం పండినందున కోర్టులు చంద్రబాబుకు రిమాండ్ విధించాయి" అని జోగి రమేష్ ఎద్దేవా చేశారు.



జగన్ పాలన.. జనం మెచ్చిన పాలన అని, సామాజిక ధర్మం పాటించిన నాయకుడు జగన్ అని ఆయన సీఎంపై ప్రశంసల వర్షం కురిపించారు. సీఎం పలు కార్యక్రమాల ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను ఏకతాటి మీదకు తెచ్చారని, మొత్తం 175 నియోజకవర్గాలలో ఈ విషయాలను వివరించను న్నామని, తద్వారా సామాజిక భేరి మోగించబోతున్నామని ఆయన వివరించారు. "గురువారం మొదలయ్యే బస్సు యాత్రతో పెత్తందార్ల కోటలు బద్దలు కొట్టబోతున్నాం. జగన్ జనరల్ కేటగిరి నియోజకవర్గాల్లోనూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు కేటాయించారు. నాయకత్వం అంటే అది. జగన్ సామాజిక న్యాయం చేసిన తీరును దేశమంతా చూస్తోంది. మంచి జరిగితేనే మద్దతు ఇవ్వమని కోరుతున్నాం" అని జోగి రమేష్ అన్నారు.

మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ....దళితుల మీద చంద్రబాబు హయాంలో జరిగినన్ని దాడులు మరెప్పుడూ జరగలేదని, వైఎస్సార్‌సీపీ పాలనలో పేదల బతుకులు మారాయని అన్నారు. తాము పేదల కోసం బస్సు యాత్ర చేస్తుంటే.. జైల్లో ఉన్న వ్యక్తి కోసం వారు యాత్ర చేస్తున్నారంటూ భువనేశ్వరిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

"చంద్రబాబు బీసీల తోకలు కత్తిరిస్తానన్నారు. మత్స్యకారులను తోలు తీస్తానన్నారు. కానీ, జగన్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను అక్కున చేర్చుకున్నారు. ఎలాంటి పక్షపాతం లేకుండా పాలన చేస్తున్నారు. మా పాలన నచ్చితేనే మాకు ఓటు వేయమని అడిగే ధైర్యం ఉన్న నాయకుడు జగన్. జగన్ ఈ రాష్ట్రానికి ఎంతో అవసరం. ఆయన పాలన ఉంటేనే పేదలకు బతుకు" అని మేరుగ నాగార్జున అన్నారు.

రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ... "చేసిన మేలు చెప్పుకునేందుకే సామాజిక సాధికార యాత్ర చేస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు జగన్ పాలనలో న్యాయం జరుగుతోంది. బీసీలంటే బాబు క్యాస్ట్ అనే విధంగా చంద్రబాబు ఓటు బ్యాంకుగా వాడుకున్నారు" అని మండిపడ్డారు. పేదల పిల్లలకు ఇంగ్లీషు మీడియం వద్దని, ఇళ్ల పట్టాలు వద్దనీ, అమరావతిలో పేదలు ఉండడానికి వీల్లేదని చంద్రబాబు ప్రయత్నించారని, వారిని ఆలయాల్లోకి కూడా రానివ్వలేదని అన్నారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాకే పేదలకు అవే ఆలయ కమిటీలలో పదవులు ఇచ్చారని గుర్తు చేశారు. "మన చేయి పట్టుకొని నడిపిస్తున్నది జగనే. ఎన్నికల సమయంలో మాయ మాటలు చెప్పి తర్వాత తప్పించుకునే వ్యక్తి చంద్రబాబు. ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసి ప్రజల మన్ననలు పొందిన వ్యక్తి జగన్" అని మంత్రి ఆదిమూలపు అన్నారు.

"నారా భువనేశ్వరి.. చంద్రబాబు ఎన్టీఆర్ ను ఎలాంటి వేధింపులకు గురి చేశారో చెప్పండి .. ఇప్పటికైనా నిజం చెప్పాలి" డిమాండ్ చేశారాయన.. ఆంధ్రప్రదేశ్‌లో విద్యా వ్యవస్థపై పవన్ కల్యాణ్ డ్డగోలు వ్యాఖ్యలు చేస్తున్నారంటూ విమర్శించిన మంత్రి ఆదిమూలపు ఆయనకో ఛాలెంజ్ విసిరారు. ఏపీ ప్రభుత్వ స్కూళ్లలో చదువుతున్న దళిత విద్యార్థులతో పవన్ ఇంగ్లీష్‌లో మాట్లాడగలరా? అని ప్రశ్నించారు.

**మాజీ మంత్రి కొలుసు పార్థసారథి కామెంట్స్**

"ముఖ్యమంత్రిగా జగన్‌ఈ రాష్ట్ర వనరులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు కూడా అందించాలని చూశారు. పనులు లేని సమయంలో చేయి చాచి అడుక్కునే పరిస్థితి రాకూడదని సీఎం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారు. కరోనా సమయంలో తిండిలేక అనేక రాష్ట్రాల్లో ప్రజలు చనిపోయారు. కానీ జగన్ పుణ్యమా అని ఆంధ్రప్రదేశ్‌లో అలాంటి పరిస్థితి రాలేదు." అని మాజీ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు.

**మాజీ ఎమ్మెల్యే జియావుద్దీన్ పాయింట్స్**

ఈ సమావేశంలోనే మాజీ ఎమ్మెల్యే జియావుద్దీన్ మాట్లాడుతూ గురువారం నుంచి జరిగే బస్సు యాత్రను విజయవంతం చేయాలని ప్రజలను కోరారు. జగన్ సీఎం అయ్యాక అనేక సంస్కరణలు తెచ్చారని, సామాజిక సంక్షేమాభివృద్దిని చేసి చూపించారని కొనియాడారు. వచ్చే ఎన్నికలు పేదలు పెత్తందార్ల మధ్య జరిగేవని స్పష్టం చేశారు. "సామాజిక న్యాయం కేవలం నినాదం కాదు.. అమలు చేయాల్సిన విధానం. జగన్ పేదల వైపు నిలపడితే, చంద్రబాబు పెత్తందార్ల వైపు నిలబడ్డారు. ఈ యుద్దంలో పేదలు బాగుపడాలంటే జగనే మళ్ళీ సీఎం కావాలి" అని ఆకాంక్షించారు.

# హస్తినలో వ్యూహం

-మొదటి పేజి తరువాయి

హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో మైనారిటీ ప్రాబల్యం ఉన్న ప్రాంతాలను మినహాయిస్తే 15 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 10 నుంచి 20వేల దాకా ఓట్లు కలిసి వస్తాయి. అలాగే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలోనూ 5వేల నుంచి పదివేల వరకు కలిసి వచ్చే అవకాశం ఉంది. కాపు బలానికి పవన్ అభిమాన బలం తోడైతే జంట నగరాల్లో ఎక్కువ నియోజకవర్గాల్లో గెలుపును ఖరారు చేస్తాయని చెప్పవచ్చు. అంతేకాకుండా జనసేన, బిజెపి కూటమికి రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని సీట్లు వస్తాయని విశ్లేషకుల అభిప్రాయం. బిజెపి జనసేన ల పొత్తుతో వచ్చే కూటమి ఒక కొత్త శకానికి నాంది పలుకుతుందని మేధావుల విశ్లేషణ. నిస్వార్థమైన బిజెపి కి నిస్వార్థపరుడైన పవన్ తోడైతే ప్రజలు బ్రహ్మరథం పడతారని, తద్వారా జనరంజక పాలన చూస్తారని పలువురిలో ఆశలు చిగురిస్తున్నాయి.

**ఆంధ్రప్రదేశ్ లో కూడా తెలంగాణ తరహాలో పొత్తు?**

తెలంగాణలో బిజెపి, జనసేన లు కలసి వ్యూహాత్మకంగా విజయం సాధించి రాజ్యాధికారంలో పాలుపంచుకొని గెలుపును నిర్దేశించే వ్యూహానికి మరిన్ని మెరుగులు దిద్ది ఆంధ్రప్రదేశ్లో కూడా కొనసాగించే ఆలోచనలో ఉన్నారని విశ్వసనీయం. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇదే జరిగితే కోస్తా ప్రాంతంలో జనసేన బిజెపిల కూటమి మంచి ఫలితాలతో, రాయలసీమలో ఒక మోస్తారు ఫలితాలతో దూసుకుపోగలరని విశ్లేషకుల అభిప్రాయం.

## పోలవరం ప్రాజెక్ట్ పనుల పురోగతిని పరిశీలించాం

-మొదటి పేజి తరువాయి



లోయర్, అప్పర్ కాఫర్ డ్యాంల మధ్య ఏరియాలో డీ వాటర్ వర్క్స్ జరుగుతున్నాయన్నారు. డీ వాటర్ వర్క్ అనంతరం వైబ్రో కాంపాక్ట్ పనులు మొదలవుతా యన్నారు. లోయ ర్ అప్పర్ కాఫర్ డ్యాంల మధ్య.. సీఫేస్ ఎక్కువ ఉండటంతో పనులకు ఆటంకం కలుగుతుందన్నారు. డయాఫ్రమ్ వాల్ దెబ్బతింది, దానికి సమాంతరంగా కొత్తది కట్టే అంశంలో కేంద్ర జలశక్తి శాఖ ఇంకా నిర్ణయం తీసుకోలేదని మంత్రి అంబటి తెలిపారు. "నిర్వాసితుల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. 41.15 కాంటూరు వరకు టీడీపీ హయాంలో వేసిన అంచనాకు నేటికి ఖర్చు పెరిగింది. 41.15 వరకు రూ.31,625 కోట్లతో సీడబ్ల్యూసీ రివైజ్డ్ కాస్ట్ కమిటీకి బిల్లు పంపాం. 45.72 కాంటూరు వరకు మరో రూ.16 వేలు కోట్లు ఖర్చు పెట్టాలి. 41.15 వరకు పూర్తియ్యాక మిగిలిన వాటి గురించి చర్యలు తీసుకుంటాం. కేంద్రం నుంచి నిధులు మంజూరు చేయాలని ప్రధాని మోదీని సీఎం జగన్ కలిశారు" అని మంత్రి తెలిపారు.

## 'నిజం గెలవాలనుకుంటే చంద్రబాబు జీవితంలో బయటకురారు'

**కృష్ణా జిల్లా:** నారా భువనేశ్వరి నిజం గెలవాలి యాత్రపై మాజీ మంత్రి కొడాలి నాని మండిపడ్డారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, "నిజం గెలిచింది కాబట్టే చంద్రబాబు జైల్లో ఉన్నాడు. భువనేశ్వరి కూడా నిజం గెలవాలనుకుంటే చంద్రబాబు జీవితంలో బయటకురాడు. చంద్రబాబు కుటుంబమంతా అవినీతి సొమ్ముతో మునిగిపోయింది" అని ధ్వజమెత్తారు. "ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు ఏ స్థితిలో ఉన్నారు.. భువనేశ్వరి ఏ స్థాయిలో ఉంది. రెండు ఎకరాలతో ప్రారంభమైన



చంద్రబాబు ప్రస్థానం నేడు 2 వేల కోట్లు దాటింది. 40 రోజుల్లో ఢిల్లీ లాయర్లకు రూ.35 కోట్లు ఏ విధంగా ఫీజులు కట్టారు?. కష్టపడి పొలం దున్నితే వచ్చిన డబ్బుతోనే ఏడు కోట్లతో రూపొందించిన బస్సులో యాత్ర చేస్తున్నారా?" అంటూ కొడాలి నాని దుయ్యబట్టారు.

**చంద్రబాబు కోసమే పవన్ జన సున్నా పార్టీ..**

"2019 ఎన్నికల్లో కూడా పవన్ కళ్యాణ్ తెర వెనుక టీడీపీకి మద్దతుగా ఉన్నాడని ఇప్పుడు ముసుగు తొలగింది అంతేనని కొడాలి నాని అన్నారు. "చంద్రబాబు కోసమే పవన్ కళ్యాణ్ జన సున్నా పార్టీ పెట్టారు. లోకేష్ పప్పు అని మరోసారి రుజువైంది. ఢిల్లీ పారిపోయి తల్లిని రోడ్లపై తిప్పుతున్నాడు" అని కొడాలి వ్యాఖ్యానించారు.

## దేవరగట్టు బన్నీ ఉత్సవాల్లో ఉద్రిక్తత.. ఒకరు మృతి

**కర్నూలు జిల్లా:** దేవరగట్టు బన్నీ ఉత్సవాల్లో ఒకరు మృతి చెందగా, 60 మందికిపైగా గాయపడ్డారు. కర్రల సమరాన్ని చూసేందుకు కొందరు స్థానికులు చెట్టు ఎక్కారు. ప్రమాదవశాత్తూ చెట్టు కొమ్మ విరిగిపడి గణేష్ అనే యువకుడు మృతిచెందాడు. గాయాలపాలైన వారికి ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. దేవరగట్టులో ప్రతీ ఏడాది దసరా పండుగ రోజున బన్నీ ఉత్సవం కర్రల యుద్ధంగా జరుగుతుంది. తరతరాలుగా వస్తున్న సంప్రదాయాన్ని పాటిస్తూ బన్ని ఉత్సవాన్ని మంగళవారం అర్ధరాత్రి కొనసాగించారు. ఈ నేపథ్యంలో దేవరగట్టులో మరోసారి సంప్రదాయమే గెలిచింది. ఆచారం పేరిట యథావిధి ఈ భక్తి పోరాటం కొనసాగింది. ఈ బన్నీ ఉత్సవ యుద్దానికి పూర్వ చరిత్ర ఉంది. మాలమల్లేశ్వర విగ్రహం కోసం దేవరగట్టుతో పాటు చుట్టుపక్కల గ్రామాలవారు కర్రలతో కొట్టుకోవడం ఆనవాయితీగా వస్తుంది. దసరా రోజున అర్ధరాత్రి వేళా స్వామి విగ్రహాన్ని తీసుకెళ్తే అంతా మంచి జరుగుతుందని అక్కడి ప్రజల నమ్మకంతో.. ఉత్సవంలో పాల్గొంటారు. ప్రతీ ఏడాది జరుగుతున్న ఈ సమరంలో అనేక మందికి గాయాలయ్యి, తలలు పగిలి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఇదివరకూ అనేకసార్లు జరిగింది. మా ఆచార సాంప్రదాయాన్ని ఇలాగే కొనసాగిస్తాం.. మాళమల్లేశ్వర స్వామిని దక్కించుకోవడంలో వెనుకడుగు వేసేది లేదన్న భక్తులు.. ఈ కర్రల సమరంలో సుమారు 2 లక్షల మందికి పైగా పాల్గొన్నారు.

## బస్సులో ప్రేమికుడి వీరంగం... 'నా లవర్ మోసం చేసింది'

**పలమనేరు:** బస్సులో ఎక్కి పూటుగా మద్యం సేవించి నానా హంగామా చేసి ప్రయాణికుల వద్ద దెబ్బ లు తిన్న యువకుని వ్యవహారం మంగళవారం పట్టణంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నా యి. తిరుపతిలో కర్ణాటక ఆర్టీసీ రాజహంసలో బస్సు ఎక్కి ఓ 26 ఏళ్ల యువకుడు బెంగళూరుకు టికెట్ తీసుకున్నాడు. బస్సు కొంతదూరం కదలగానే పూటుగా మద్యం సేవించాడు. బంగారుపాళెం వచ్చేసరికి కిక్కు ఎక్కువై 'నా లవర్ మోసం చేసింది' అంటూ కేకలు వేస్తూ ప్రయాణికులను ఇబ్బంది పెట్టాడు. ఎంత చెప్పినా వినకపోవడంతో అతన్ని ప్రయాణికులు చితకబాదారు. విధిలేక కండక్టర్, డ్రైవర్లు అతన్ని పలమనేరులోని అంబేడ్కర్ సర్కిల్‌లో బస్సు నుంచి దించేశారు.

# గ్యారంటీలకు ఎవరు గ్యారంటీ?

కాంగ్రెస్ పార్టీ అధినేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇప్పటికే ఇచ్చిన ఆరు గ్యారంటీలకు తోడుగా మరికొన్ని గ్యారంటీలను రాష్ట్ర పర్యటనలో ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం వరుస గ్యారంటీలను ప్రకటిస్తున్నా వాటిపై తెలంగాణ రాష్ట్ర ప్రజలలో ఇంతవరకు సానుకూల స్పందన బహిరంగంగా కనిపించకపోవడం గమనార్హం. వార్తా మాధ్యమా లు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. పర్యవసానంగా మారుమూల గ్రామాలలోని ప్రజలకు సైతం విషయ పరిజ్ఞానం విరివిగా పెరిగింది. ఈ పరిణామాలతో ఎన్నికల సమయంలో వివిధ రాజకీయ పార్టీల అధినేతలు ఇచ్చే హామీలను ప్రజలు గతంలో వలే గుడ్డిగా నమ్మే పరిస్థితి ప్రస్తుతం లేదు. హామీలు ఇచ్చే అధినేతల చారిత్రక నేపథ్యాన్ని కూడా ప్రజలు పరిగణనలోకి తీసుకుంటున్న దాఖలాలు ప్రస్తుతం ఎక్కడా లేవు. హామీలు ఇచ్చేవారి నిబద్ధత, కార్యదక్షతతో పాటూ హామీల అమలులో సాధ్యాసాధ్యాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి తాము ఎవరి హామీలు నమ్మవచ్చో ప్రజలు నిర్ణయించుకుంటున్నారు. అదే విధం గా గత నాలుగు దశాబ్దాలుగా నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, ప్రస్తుత ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీల ప్రభావం అమాంతం పెరిగింది. దీంతో బాధ్యతాయుతమైన స్థానిక రాష్ట్ర నాయకత్వ మాటకు ప్రజలు విలువఇచ్చే పరిస్థితి ఏర్పడింది. జాతీయ పార్టీలలో కూడా రాష్ట్ర స్థాయిల్లో ప్రజలను ప్రభావితం చేసే రాష్ట్ర నాయకులు ఒక్కరైనా వున్నప్పుడే ఆ రాష్ట్రాలలో జాతీయ పార్టీలు మనుగడ సాధించే పరిస్థితి ప్రస్తుతం ఏర్పడింది. ఈ పరిస్థితి తెలంగాణ రాష్ట్రంతో పాటూ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక లాంటి దక్షణాది రాష్ట్రాలలో గత నలభై సంవత్సరాలకు పైగా కొనసాగుతుండడం గమనార్హం. గత నాలుగు దశాబ్దాలుగా ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పటి నుంచి నేటి వరకు తెలంగాణను ప్రాంతీయ పార్టీలే అత్యధిక కాలం పరిపాలించాయి. 2004, 2009 వరుస ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వరుస విజయాలు సాధించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పది సంవత్సరాలు పరిపాలించింది. 2004 ఎన్నికలకు ముందు అప్పటి సీనియర్ కాంగ్రెస్ నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేసిన పాదయాత్ర ద్వారా అన్నివర్గాల ప్రజలతో మమేకమయ్యారు. ఆ సమయంలో రాజశేఖర్ రెడ్డి ప్రజలు పడుతున్న బాధలకు అనుగుణంగా వారికి అనేక హామీలు ఇచ్చారు. రాజశేఖర్ రెడ్డి మాటలను విశ్వసించిన ప్రజలు ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టంకట్టారు. ఆ వరుస విజయాలకు కారకులు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కచ్చితంగా చెప్పవచ్చు. అదే విధంగా ఇటీవల కర్నాటకలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. ఆ సమయంలో కర్నాటక ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం అయిదు గ్యారంటీలను హామీగా ఇచ్చింది. తాము ఇచ్చిన గ్యారంటీల వలనే కర్నాటక రాష్ట్ర ఎన్నికలలో తమ పార్టీ విజయం సాధించిందని కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం భావిస్తున్నట్లు ఆ పార్టీ అధినేతలు తెలంగాణ రాష్ట్రంలో ప్రకటిస్తున్న వరుస గ్యారంటీలు స్పష్టం చేస్తున్నాయి. ఒక్క గ్యారంటీల వలనే కర్నాటక ఎన్నికల్లో గెలిచామని భావించడం కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం అవగాహన రాహిత్యాన్ని తేటతెల్లం చేస్తుంది. తన అపార అనుభవంతో కర్నాటక రాష్ట్ర ప్రజలను ప్రభావితం చేయగలిగిన సిద్దిరామయ్య లాంటి నేతకు డికె శివకుమార్ లాంటి ఆర్థిక పుష్టి కలిగిన నేత ఆ ఎన్నికల్లో తోడుగా నిలబడ్డారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అయిదు గ్యారంటీలను తాము అమలు చేస్తామని వారిరువురు రాష్ట్రమంతా కలియ తిరిగి ప్రజలకు గ్యారంటీ ఇచ్చారు. వారి ఇరువురి మాటలను విశ్వసించిన కర్నాటక ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారనేది అక్షరసత్యం. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఢిల్లీ నాయకులు కేవలం ఎన్నికల సమయంలో రాష్ట్రాలకు వచ్చి హడావిడిగా రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని అంశాల పై ఇచ్చే హామీలను ప్రజలు పరిగణనలోకి తీసుకునే పరిస్థితి ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలలో లేదు అనేది నిర్వివాదాంశం. ఆ పరిస్థితి ఇందిరా గాంధీతోనే ముగిసింది అని కచ్చితంగా చెప్పవచ్చు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం గత దశాబ్ద కాలంగా, నరేంద్ర మోడీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీని సమర్ధవంతంగా ఎదుర్కోలేకపోతుందనే వార్తలు దేశవ్యాప్తంగా బలంగా షికారు చేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో అధికారంలోకి వస్తుందని గ్యారంటీ ఇప్పటి వరకు లేదు అని ఈ పరిణామం స్పష్టం చేస్తుంది.తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అయితే పార్లమెంటులో దానికి సహరించిన పార్టీ భారతీయ జనతా పార్టీ. అయినా కెసిఆర్‌కే రెండు దఫాలు తెలంగాణ ప్రజలు పట్టంకట్టారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు కాంగ్రెస్, బిజెపిలకు మించిన స్థాయిలో కెసిఆర్ దశాబ్ద కాలం పైగా అలుపెరగని వీరోచిత పోరాటం చేశారు అనేది జగమెరిగిన సత్యం. అందువలనే తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్‌ను పేటెంట్‌గా భావించి తెలంగాణ ప్రజలు కెసిఆర్‌కు రెండు పర్యాయాలు అధికారం ఇచ్చా రు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ప్రస్తుతం అనేక మంది పేరుపొందిన నేతలున్నారు. కానీ వారిలో రాష్ట్ర స్థాయిలోని ప్రజలను ప్రభావితం చేయగలిగిన నిబద్ధత, అనుభవజ్ఞుడైన నేత రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో లేకపోవవడం రాష్ట్రంలో సత్ఫలితాలు సాధించడానికి లోటు గా కనిపిస్తుంది. ఈ పరిణామాల వల్లనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చే గ్యారంటీలను అమలుపరచే గ్యారంటీ ప్రాతిపదిక ఏందీ? గ్యారంటీ ఎవరు అనే ప్రశ్నలు తెలంగాణ ప్రజలలో మెదలుతున్నట్లు స్పష్టంగా తెలుస్తున్నది. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ చెపుతున్న గణాంకాల ప్రకారం రాష్ట్రంలో ముప్పై లక్షల మంది నిరుద్యోగులు ఉన్నట్లయితే తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వారికి ఒక్కొక్కరికీ అయిదు లక్షల రూపాయలు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీకి ఎలా సాధ్యమవుతుంది? 18 సంవత్సరాలు పైబడి చదువుకునే లక్షలాది మంది యువతులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు విలువ చేసే ఎలక్ట్రిక్ బైక్ ఇవ్వడం కాంగ్రెస్ పార్టీకి ఎలా సాధ్యమవుతుందో ఆర్థికవేత్తలకు సైతం అంతుచిక్కడం లేదు. అదే విధంగా రాష్ట్రాలలో రిజర్వేషన్లు 50% మించకూడదు అని ఇప్పటికే సుప్రీంకోర్టు క్లుప్తంగా ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం వద్ద కూడా అనేక రాష్ట్రాల రిజర్వేషన్ అంశాలు అనేక దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్నాయి. ఈ పరిస్థితులలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ఎస్‌సిలకు 18%, ఎస్‌టిలకు 12% రిజర్వేషన్లు ఎలా కల్పిస్తుందో అంతుచిక్కడం అంశంగా మారింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ సుదీర్ఘ కాలం అధికారాన్ని అనుభవించింది. ఆ సమయంలో అవకాశం ఉన్నా ఒక్క పర్యాయం కూడా బిసి నేతలకు ముఖ్యమంత్రి పదవి కాంగ్రెస్ పార్టీ కేటాయించ లేదు. ఈ విషయాలను విస్మరించి కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం పదేపదే బిసిల గురించి ప్రస్తావించడం కాంగ్రెస్ పార్టీకి బిసిలలో ఏ విధంగా మేలు చేస్తుంది అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. రాజకీయ పార్టీలు ఆమోదయోగ్యమైన, ఆచరణాత్మకమైన హామీలు ఇచ్చినప్పుడు మాత్రమే వాటి వలన పార్టీలకు లబ్ధి చేకూరుతుంది. అలాకాకుండా తాము ఏమి చెప్పినా ప్రజలు నమ్ముతారు అని ఆచరణ సాధ్యం కాని హామీలు గుప్పిస్తే అటువంటి పార్టీలు నవ్వుల పాలు కావడం ఖాయం.

# ఐక్యతతో వాల్మీకుల అభ్యున్నతికు కృషి చేయాలి

**హిందూపురం టౌన్ అక్టోబర్ 25. (జన సూర్య శ్రీ) :** హిందూపురం పట్టణ గ్రామీణ ప్రాంతాలలో వాల్మీకులందరూ ఐకమత్యంగా ఉంటూ వాల్మీకుల అభ్యున్నతి కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని నూతన వాల్మీకి దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు పేర్కొన్నారు, ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీనివాస వాటర్ ప్లాంట్ వద్ద బుధవారం సాయంత్రం వాల్మీకి దేవాలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వాల్మీకులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వాల్మీకులందరూ ఐక్యమత్యంగా ఉంటూ వాల్మీకి సంఘం బలోపేతాను కోసం ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు అయితే ఇటీవల హిందూపురం పట్టణంలో కొంతమంది వాల్మీకి సంఘాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయ లబ్ధి పొందడానికి ప్రయత్నిస్తున్నారని అలాంటి వారికి అడ్డకట్ట వేసి వాల్మిక సంఘం అభివృద్ధి కోసం కృషి చేయాలని తెలిపారు గత కొన్ని సంవత్సరాలుగా అన్ని కులాల మాదిరి వాల్మీకి కులస్తులు కూడా పట్టణంలో వాల్మీకి సంఘంగా ఏర్పాటు చేసుకొని దాతలు ద్వారా విరాళాల సేకరించి వాల్మీకి కళ్యాణ మండపం, నూతనంగా వాల్మీకి దేవాలయం నిర్మాణం చేపడుతున్నామన్నారు అయితే వాల్మీకి కార్యవర్గ సంఘానికి నిబంధనలు ఉంటాయని నిబంధన మేరకు నడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు అయితే ప్రస్తుతం కార్యవర్గ సంఘం నిబంధనకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని గతంలో ఉన్న కార్యవర్గ ప్రెసిడెంట్ కొన్ని నెలల క్రితం తన పదవికి రాజీనామా చేసి తిరిగి అదే పదవిలో అనాధికారికంగా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు, వాల్మీకి సం ఘానికి దాతల ద్వారా విరా ళాల సేకరించింది ఎంత, ఖర్చు చేసింది ఎంత అన్న లెక్క లు మాత్రం ఇంతవరకు చెప్ప డం లేదన్నారు, ఎవరైనా అలా ంటి వాటిని ప్రస్తావిస్తే అట్టివా రిపై దౌర్జన్యాల, దాడులు చేస్తున్నారని ఆరోపించారు కొన్ని సంవత్సరాలుగా వాల్మీకి జయంతి ఎంతో ఘనంగా నిర్వహిస్తామని ఈ ఏడాది జరిగే వాల్మీకి జయంతి కార్యక్రమం నిర్వహిస్తే బాగుంటుందని అయితే ఆ కార్యక్రమానికి తాము ఆటంకం కలిగిస్తున్నామని ప్రచారాలు చేసుకుంటున్నారని అవన్నీ అవాస్తవమని పేర్కొన్నారు, ఈ ఏడాది జరిగే వాల్మీకి జయంతి లోపు వాల్మీకి సంఘం యొక్క లెక్కలు బహిరంగంగా తెలపాలని లేనియెడల వాల్మీకి జయంతి రోజు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు, ఇప్పటివరకు ఇష్ట రాజ్యాంగ వాల్మీకి కార్యవర్గ సభ్యులు వ్యవహరించారని ఇకమీదట అలా జరగడానికి వీలులేదని పేర్కొన్నారు ఏది ఏమైనా వాల్మీకి జయంతి లోపు కార్యవర్గ సంఘం యొక్క లెక్కలు చూపాలని లేనియెడల అదే వాల్మీకి జయంతి రోజు వాల్మీకులందరూ ఏకతాటిపైకి వచ్చి నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేయడం జరుగుతుందని ఖరాఖండిగా తెలిపారు తొందర్లోనే వాల్మీకి దేవాలయ ప్రాణ ప్రతిష్ట గావించడం జరుగుతుందని అప్పుడు అన్ని కార్యక్రమాలు నిర్వహించడానికి అవకాశం ఉందని తాము పేర్కొన్నట్లు తెలిపారు, వాల్మికుల జాతి కోసం, వాల్మికుల సంఘం కోసం కృషి చేసే మనస్తత్వం తమకుందని పేర్కొన్నారు, నూతన కార్యవర్గం ఏర్పాటు చేసి లెక్కలు బహిరంగంగా తెలపాలని వారు డిమాండ్ చేశారు ,ఇప్పటికైనా వాల్మీకి సంఘంలో రాజకీయాల విడినాడి వాల్మీకుల అభ్యన్నత కోసం కృషి చేయాలని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వాల్మీకి కులస్తులు వాటర్ నరేష్ లక్ష్మీనారాయణప్ప, బి ఎన్ మూర్తి, వినయ్ కృష్ణ వినయ్ కృష్ణ, డీకే లక్ష్మీనారాయణ, ముద్ద రంగప్ప, చెన్నప్ప, కొండప్ప సాయిరాం, రమేష్, తిప్పన్న దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు




# చైనా కరెన్సీలో చమురు చెల్లింపులు?

గత పదేండ్లలో ఎన్నడూ లేని కొత్త ఇరకాటంలో నరేంద్ర మోడీ సర్కార్ చిక్కుకుందా? చైనా కరెన్సీలో రష్యాకు డబ్బు చెల్లించి ముడి చమురు కొనుగోలు అవమానకరంగా భావిస్తోందా? చైనా మీద కోపంతో అధిక ధరలకు ఇతర దేశాల నుంచి కొని జనం మీద భారం మోపేందుకు సిద్ధపడుతుందా? తాజాగా తలెత్తిన పరిస్థితి నుంచి పుట్టుకు వస్తున్న అనుమానాలివి. తమ ముడి చమురుకు చైనా యువాన్లు చెల్లించాలన్న రష్యా డిమాండ్‌ను భారత ప్రభుత్వం తిరస్కరించే అవకాశం ఉందని అధికారులు చెప్పినట్లుగా బ్లూమ్‌బెర్గ్ మీడియా పేర్కొన్నది. ఉక్రెయిన్ సంక్షోభం ప్రారంభమైన తరువాత పశ్చిమ దేశాలు విధించిన ఆంక్షల కారణంగా రష్యన్లు తమ వద్ద కొనుగోలు చేసే దేశాలకు రాయితీ ధరలకు చమురును విక్రయిస్తున్నారు. ఈ క్రమంలో గతం కంటే ఎంతో ఎక్కువగా చైనాపై ఆధారపడ్డారు. ఐరోపా యూరోలు, అమెరికా డాలర్లను మార్చుకొనేందుకు ఆంక్షలు అడ్డువస్తున్నందున తమకు చైనా యువాన్లలో చెల్లించాలని రష్యా మన దేశాన్ని కోరింది. దీనికి మన దేశం అంగీకరించే అవకాశాలు లేవని బ్లూమ్‌బెర్గ్ వ్యాఖ్యానించింది.

అదే జరిగితే రష్యా నుంచి కొనుగోలు నిలిపివేసి డాలర్లు చెల్లించి అధిక ధరకు ఇతర మార్కెట్లో చమురు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. గతంలో ప్రభుత్వరంగ సంస్థ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ యువాన్లలో చెల్లించినప్పటికీ ఇప్పుడు హిందూస్తాన్ పెట్రోలియం, భారత పెట్రోలియం కార్పొరేషన్ చెల్లింపుల అంశానికి వస్తే ప్రభుత్వం విముఖంగా ఉందని రాయిటర్స్ వార్తా సంస్థ కొద్ది రోజుల క్రితం పేర్కొన్నది. కొత్తగా కేంద్ర ప్రభుత్వానికి వచ్చిన అభ్యంతరం ఏమిటో తెలియదు. గతేడాది నవంబరు నాలుగున ఒపెక్ దేశాల నుంచి మనం కొనుగోలు చేస్తున్న ముడి చమురు పీపా ధర 93.86 డాలర్లు ఉండగా, తరువాత మే మూడవ తేదీకి 70.52 డాలర్లకు తగ్గింది. సెప్టెంబరు 29న 97.03 డాలర్లకు పెరిగి తరువాత కాస్త తగ్గి అక్టోబరు 19న 91.71 డాలర్ల వద్ద ఉంది.

చైనాతో సరిహద్దు వివాదంలో ఎలాంటి పురోగతి లేకపోవడం, అంతర్జాతీయ రాజకీయ పరిణామాల్లో చైనాకు వ్యతిరేకంగా పశ్చిమ దేశాలకు మరింత సన్నిహితం కావటం వంటి కారణాలు ఉండవచ్చు. లేదా రూపాయిని అంతర్జాతీయ మారక కరెన్సీగా మారుస్తామన్న మాటల ప్రచార బండారం సంగతేమిటని జనం అడుగుతారన్న భయం కావచ్చు. 2022 23లో రోజుకు 7.8 లక్షల పీపాల రష్యా చమురు దిగుమతి చేసుకోగా, 2023 24లో ఇప్పటి వరకు 17.6 లక్షలకు పెరిగింది. ఈ మేరకు ఒపెక్ (చమురు ఎగుమతి దేశాలు) నుంచి దిగుమతులు తగ్గాయి. 2022 ఏప్రిల్ సెప్టెంబరు కాలానికి మన మొత్తం అవసరాల్లో 63 శాతం ఒపెక్ నుంచి దిగుమతి చేసుకోగా, ఈ ఏడాది తొలి ఆరు నెలల్లో 40 శాతానికి తగ్గింది. ఒపెక్ దేశాల నుంచి దిగుమతి చేసుకొనే చమురుతో పోలిస్తే తక్కువ ధర, రూపాయల్లో చెల్లింపుల వెసులుబాటు వంటి సానుకూల కారణాలు ఉన్న కారణంగానే మన దేశం రష్యా నుంచి దిగుమతి చేసుకుంటున్నది. మన రూపాయలతో ప్రపంచ మార్కెట్లో ముడి చమురు దొరకదు. అందుకోసం డాలర్లు ఖర్చు చేయాల్సిందే. వాటి బదులు యువాన్లలో చెల్లిస్తే మనకు పడే అదనపు భారం ఉండదు.

మన వినియోగదారులకు మేలు కలుగుతున్నపుడు, ఖజానా మీద భారం పడనపుడు ఏ విదేశీ కరెన్సీలో చెల్లిస్తే ఏమిటి? వివాదాలకు, వ్యాపారానికి సంబంధం లేదంటూ గత రికార్డులన్నింటినీ బద్దలు కొట్టి చైనా నుంచి దిగుమతులు సజావుగానే మనం చేసుకుంటున్నాం. వాటి దగ్గర లేనిది యువాన్ల దగ్గర పట్టుదల అవసరమా? అంతర్జాతీయ మార్కెట్లో యువాన్లను కొనుగోలు చేయటం అవమానంగా భావిస్తున్నామా? ప్రయివేటు సంస్థలు యువాన్లలో చెల్లింపులు జరపడంపై ఎలాంటి నిషేధం లేదని మన ప్రభుత్వం ప్రకటించింది. అయితే అలాంటి లావాదేవీలను ప్రోత్సహించటం గానీ, వీలు కల్పించటం గాని చేసేది లేదని కూడా పేర్కొన్నది. తాము డాలర్లను స్వీకరించేది లేదని, యువాన్లు లేదా రూబుళ్లను చమురు లావాదేవీల్లో అంగీకరిస్తామని రష్యా కంపెనీ గాజ్ ప్రోమ్న్ స్పష్టం చేసింది. ప్రపంచ లావాదేవీలు యువాన్లతో జరపాలన్న ప్రతిపాదనల పట్ల మనదేశం సంతోషంగా లేదని ఆర్థికశాఖ అధికారులు చెప్పినట్లుగా వార్తలు వచ్చాయి. ఏ కరెన్సీతో లావాదేవీలు జరపాలన్న అంశం తేలకపోవడంతో రష్యాకు సెప్టెంబరు నుంచి ఏడు టాంకర్ల చెల్లింపులు నిలిచిపోయాయి.



ఇప్పటికే తన దగ్గర భారీ మొత్తంలో రూపాయి నిల్వలు ఉన్నందున చమురు చెల్లింపులకు గాను తనకు యువాన్లలో చెల్లించాల్సిందేనని రష్యా పట్టుబట్టింది. తాను చైనా దిగుమతుల మీద ఆధారపడినందున యువాన్ల అవసరం ఉందని స్పష్టం చేసింది. ఇప్పటికే ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, ప్రయివేటు చమురు శుద్ధి సంస్థలు కొంత మేరకు చెల్లింపులు జరిపాయి. యుఎఇ దిరహామ్‌సులో కూడా రష్యాకు చెల్లించాము. కొన్ని రష్యన్ కంపెనీలు దిరహామ్‌సును కూడా అంగీకరించడం లేదు. పీపా ముడి చమురును 60 డాలర్లకు మించి రష్యా దగ్గర కొనుగోలు చేస్తే అమెరికా ఆంక్షలను అమలు జరుపుతున్న సంగతి తెలిసిందే. మన రూపాయిని అంతర్జాతీయ కరెన్సీగా మారుస్తామని చెబుతున్న తరుణం, సరిహద్దు వివాదం కారణంగా చైనా కరెన్సీలో చెల్లింపులు చేసేందుకు మోడీ సర్కార్ ఇబ్బందిపడుతోంది. బ్రిక్స్ దేశాల కూటమిలో ఉమ్మడి కరెన్సీ ప్రతిపాదన రాగా మన దేశం మాత్రమే వ్యతిరేకించింది. ఒకవేళ అంగీకరిస్తే యువాను అవుతుందన్నభయం ఉందని వార్తలు. ప్రస్తుతం రూపాయి అంతర్జాతీయ లావాదేవీల్లో పూర్తిగా మారకం కావటం లేదు. అందువలన తన దగ్గర ఉన్న వందల కోట్ల రూపాయలను ఏం చేసుకోవాలని రష్యా అడుగుతోంది.

ఇప్పటి వరకు స్థానిక కరెన్సీలో లావాదేవీలు జరిపిన కారణంగా రష్యాకు యువాన్లు వస్తున్నాయి. రష్యా రాయితీల వలన చైనా 10, భారత్ 7 బిలియన్ల డాలర్లను పొదుపు చేసుకున్నాయి. ప్రపంచంలో పరిస్థితులు మారుతున్నాయి, వాటికి ప్రతికూలంగా నడిచే పరిస్థితి మనకు ఉందా అన్నది సమస్య. అమెరికా డాలరు పెత్తనానికి రోజులు దగ్గర పడుతున్నాయా? అనేక వైపుల నుంచి వస్తున్న వార్తలు ఏదో జరగబోతోందనే సూచిస్తున్నాయి. తన బిఆర్‌ఐ పథకం కింద గతంలో ఎక్కువగా డాలర్లు ఇచ్చిన చైనా ఇప్పుడు తన కరెన్సీ యువాన్ ఇవ్వటం ప్రారంభించింది. అక్టోబరు మూడవ వారంలో ఈ మేరకు అనేక ఒప్పందాలను కుదుర్చుకుంది. రాయిటర్స్ వార్తా సంస్థ కథనం ప్రకారం చైనా అభివృద్ధి బాంకు మలేషియా, ఈజిప్టు, పెరూ కేంద్ర బాంకులతో ఒప్పందాలు చేసుకుంది. చైనా ఎగుమతి దిగుమతి బ్యాంకు సౌదీ నేషనల్ బ్యాంకుతో, బ్యాంక్ ఆఫ్ చైనా ఈజిప్టుకు 47.9 కోట్ల డాలర్ల విలువగల యువాన్ పాండా బాండ్లను జారీ చేసింది.

సిల్క్ రోడ్ నిధులకు గాను 80 బిలియన్ల యువాన్లను అదనంగా చైనా పక్కన పెట్టింది. అంతర్జాతీయ లావాదేవీల్లో డాలర్ల వాటా ఎంతో ఎక్కువగా ఉంది. ఆగస్టు నెలలో 83.95 శాతంగా ఉన్నది సెప్టెంబరులో 84.15కు పెరిగింది. యూరో వాటా 6.43 నుంచి 5.43 శాతానికి తగ్గగా, చైనా యువాన్ లావాదేవీలు 4.82 నుంచి 5.8 శాతానికి చేరి రెండవ స్థానంలో నిలిచింది. తరువాత స్థానాలలో యూరో, జపాన్ ఎన్, సౌదీ రియాల్ ఉన్నాయి. యువాన్ వాటా తక్కువే అయినప్పటికీ క్రమంగా పెరుగుతోంది. ఇరవై భాగస్వామ్య దేశాలతో చైనా ఇప్పటి వరకు పదిహేడింటితో యువాన్ మార్పిడి ఒప్పందాలు కుదుర్చుకుంది.అర్జెంటీనాలో ఆరున్నర బిలియన్ డాలర్ల విలువగల యువాన్ మార్పిడి ఒప్పందం చేసుకుంది.

అంతర్జాతీయ వాణిజ్యంలో 15% వాటా ఉన్న చైనా కరెన్సీయే అంత తక్కువగా ఉన్నపుడు కేవలం 1.8 శాతం వాణిజ్యం ఉన్న మన దేశ కరెన్సీ వాటా ఎంత ఉంటుందో చెప్పనవసరం లేదు.బ్లాక్ మార్కెట్ కారణంగా కరెన్సీ మారకపు విలువలో సంభవిస్తున్న హెచ్చు తగ్గుల వలన తమ దేశానికి పది బిలియన్ డాలర్ల మేర నష్టం జరుగుతున్నదని ఇరాక్ కేంద్ర బ్యాంకు పెట్టుబడులు, స్వీకరణల డైరెక్టర్ జనరల్ మజెన్ అహమ్మద్ చెప్పాడు. డాలరు దిగుమతుల్లో సగం అక్రమంగా జరుగుతున్నవే అన్నాడు. 2023 లో స్వీకరించిన డాలరు డిపాజిట్లను వచ్చే ఏడాది ఉపసంహరిస్తామని, 2024 జనవరి ఒకటి తరువాత స్వీకరించబోమన్నాడు. ఆంక్షల కారణంగా గత రెండు దశాబ్దాలుగా ఇబ్బందులు పడుతున్న ఇరాక్ బ్రిక్స్ కూటమిలో చేరాలని, డాలరుతో నిమిత్తం లేకుండా ఆర్థిక వ్యవస్థ నిర్వహణ జరపాలని చూస్తున్నది. ఆహ్వానం వస్తే బ్రిక్స్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నామని ఇరాక్ ప్రధాని మహమ్మద్ షియా అల్ సుదానీ ప్రకటించాడు. తమ ఆర్థిక వ్యవస్థను వృద్ధి చేసేందుకు అవసరమైన పెట్టుబడుల ఆకర్షణకు వ్యవస్థాగతమైన సంస్కరణలు చేపడుతున్నట్లు, తద్వారా స్థానిక కరెన్సీకి ఆసరా దొరుకుతుందని మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం చెప్పాడు. బ్రిక్స్ దేశాల స్ఫూర్తితో తమ కరెన్సీ రింగెట్‌ను స్థిరపరిచేందుకు చూస్తామన్నాడు. ఇండోనేషియా, చైనా, థాయిలాండ్‌తో కుదుర్చుకున్న ఒప్పందాలలో రింగెట్‌ను వినియోగిస్తామన్నాడు. డాలరు మీద పూర్తిగా ఆధారపడటం కష్టమన్నాడు.

డాలరు బదులు స్థానిక కరెన్సీ బ్రిక్స్ దేశాలు గనుక తమతో జరిపే లావాదేవీలలో ముఖ్యంగా ఇంధనానికి తమకు స్థానిక కరెన్సీలలోనే చెల్లింపులు జరపాలని అమెరికా, ఐరోపా దేశాలను డిమాండ్ చేస్తే పరిస్థితి ఏమిటి అన్నది ఒక చర్చ. తమకు డాలర్లలోనే చెల్లింపులు జరపాలనేదేమీ లేదని స్థానిక కరెన్సీలను కూడా అంగీకరిస్తామని సౌదీ అరేబియా ప్రకటించింది. బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికాలతో కూడిన బ్రిక్స్ కూటమి న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఎన్‌డిబి) ఏర్పాటు చేసింది. రానున్న మూడు సంవత్సరాల్లో సభ్య దేశాలు డాలరు బదులు ఆయా దేశాల కరెన్సీలలో లావాదేవీలు జరుపుకోవాలన్న లక్ష్యాన్ని ప్రకటించింది. ఇప్పటికే ఆయా దేశాల కరెన్సీలలో ఇతర దేశాలకు రుణాలు ఇవ్వాలని సూచించింది. 2026 నాటికి డాలర్ పెత్తనం తగ్గటం ప్రారంభమవుతుందని అంచనా. ప్రస్తుతం బ్రిక్స్ కూటమి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 30 శాతం వాటా కలిగి ఉంది, దాన్ని మరింతగా విస్తరించాలనే యత్నాల్లో ఉన్నారు.ఈ కూటమిలో చేరాలని 40కి పైగా దేశాలు ఆసక్తి కనపరుస్తున్నాయి. సెప్టెంబరులో జరిగిన కూటమి సమావేశంలో సౌదీ అరేబియా, ఇరాన్, ఈజిప్టు, ఇథియోపియా, అర్జెంటీనా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌ను చేర్చుకోవాలని నిర్ణయించారు. వచ్చే ఏడాది నుంచి అమల్లోకి వస్తుంది. వీటిలో అర్జెంటీనా మినహా ఐదు దేశాలూ చమురు ఎగుమతి దేశాలే అన్నది తెలిసిందే. ఇప్పటి వరకు ఉన్న పశ్చిమ దేశాల పెత్తనం క్రమంగా తూర్పు దేశాలకు వస్తుందని భావిస్తున్నారు.

# మంత్రి పెద్దిరెడ్డి,అశ్వత నారాయణ సమక్షంలో వైకాపాలో చేరిక

– ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి కృషి చేయండి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



**మడకశిర అక్టోబర్ 25 (జనసూర్య శ్రీ) :** మడకశిర నియోజకవర్గంలో గతంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన న్యాయవాది అశ్వత్ నారాయణ ఆధ్వర్యంలో బుధవారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమక్షంలో వైకాపా లోకి చేరారు.. తిరుపతిలోని వైకాపా కార్యాలయంలో బుధవారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి న్యాయవాది అశ్వత్ నారాయణకు వైకాపా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మడకశిర నియోజకవర్గ నేతలతో మాట్లాడుతూ సమన్వయంతో పనిచేస్తూ వైకాపా అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని. సూచించారు. అంతేకాకుండా నియోజకవర్గ వ్యాప్తంగా వైకాపా నేతలతో కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని న్యాయవాది అశ్వత్ నారాయణకు సూచించారు. గ్రామాల్లో పర్యటించి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లి వైకాపా గెలుపుకు కృషి చేయాలని.. పేర్కొన్నారు. మంత్రి ప్రత్యేకంగా ఈ నియోజకవర్గంపై దృష్టి సారించి దిద్దుబాటు చర్యలు చేపట్టారు .ఇక్కపై ప్రజల్లో మమేకమై పార్టీ పటిష్టతకు కృషిచేయడానికి సామూహికంగా పనిచేయడానికి ఈ చేరిక ఎంతో ఉపయోగపడుతుందని వైసిపికీ చెందిన కొంత మంది భావిస్తున్నారు.ఈ చేరిక సందర్భంగా మడకశిర నియోజకవర్గ పరిశీలకుడు అశోక్ బాబుతో కూడా కలసి ఆశీస్సులు తీసుకొని పార్టీలోకి అశ్వత్ నారాయణ అడుగు పెట్టడం జరిగిందని తెలుస్తుంది.ఈ కార్యక్రమంలో మడకశిర కు చెందిన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి లు వై .ఎన్ .రవిశేఖర్ రెడ్డి, రంగే గౌడు,అమరాపురం సర్పంచ్ వాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ప్రభుత్వం టిడిపి, జనసేనదే..

నారావారిపల్లెలో భువనేశ్వరిని కలిసిన ఆర్ జె వెంకటేష్...



**మదనపల్లి అక్టోబర్ 25 (జనసూర్య శ్రీ ) :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా నారా భువనేశ్వరి చేపట్టిన న్యాయం గెలవాలి కార్యక్రమానికి అనూహ్య స్పందన వచ్చినట్లు రాజంపేట పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ తెలిపారు. బుధవారం చంద్రగిరి నియోజకవర్గం, నారావారిపల్లెలో నారా భువనేశ్వరి చేపట్టిన న్యాయం గెలవాలి కార్యక్రమంలో ఆర్జే వెంకటేష్ పాల్గొన్నారు.ఆమె వెంటే అర్ జే.వెంకటేష్ సంఘీభావం తెలుపుతూ నడిచారు. అక్రమ అరెస్టుతో రాజమండ్రి జైల్లో ఉంటున్న చంద్రబాబు నాయుడుకి సంఘీభావం తెలిపారు . న్యాయం గెలవాలి కార్యక్రమంలో స్వచ్ఛందంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేశారని సంతోషాన్ని వ్యక్తపరిచారు. రాష్ట్రంలో సైకో జగన్మోహన్ రెడ్డి పాలన మరో ఆరు నెలల్లో ముగుస్తుందని ఈ సందర్భంగా ఆర్జే వెంకటేష్ రాబోయేది టిడిపి,జనసేన ఉమ్మడి ప్రభుత్వమేనని చెప్పారు. వైసిపి ముఖ్యమంత్రి నుండి మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆరు నెలల తర్వాత ఎక్కడ ఉంటారో తెలియదని చెప్పారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రంగస్వామి నాయుడు, మాజీ టిడిపి అధ్యక్షుడు గౌనివారి శ్రీనివాసులు, తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాటకొండ మధుబాబు, తులసి ప్రసాద్, తాళ్ల మధు ,కృష్ణ ,రాజశేఖర్ తదితరులు నారా భువనేశ్వరిని కలిసిన వారిలో ఉన్నారు.

## దళితులపై వివక్ష ఆపాలి డి హెచ్ పి ఎస్



**మడకశిర అక్టోబర్ 25 ( జనసూర్య శ్రీ ) :** రొల్ల మండల కేంద్రంలో వ్యవసాయ అనుబంధ సంఘ కార్యాలయంలో డిహెచ్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎంఆర్ హనుమంతు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. రొల్ల మండలంలో ఎంపీపీ అధ్యక్షతన జరిగినటువంటి సర్వసభ్య సమావేశంలో దళిత మహిళ ప్రస్తుతం కాకి ఎంపీటీసీ లక్ష్మి అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేక ఆమెపై వ్యక్తిగత అసభ్యంగా మాట్లాడిన ఎంపిపి కవిత భర్త విజయ రంగే గౌడ్ ను వెంటనే బర్తఫ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యమాలు చేసి దీనిపై తగిన చర్యలు తీసుకునే విధంగా ఉన్నత అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్తామని ఆయన హెచ్చరించారు. మడకశిర నియోజకవర్గంలో ఎస్సీ కాన్స్టెన్సీ అయిన ఎస్సీ ఎమ్మెల్యే ఉన్న ఒక దళిత మహిళపై ఇలాంటి అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయడం చాలా బాధాకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం శ్రీనివాస్, అంజి, నరసింహారాజు తదితరులు పాల్గొన్నారు.

## లావనూరు గ్రామంలో ఆడపడుచులకు సీమంతం



**ఆర్ ఎస్ కొండాపురం అక్టోబర్ 25 (జనసూర్య శ్రీ ) :** కొండాపురం మండలం లావనూరు గ్రామంలోని జడ్పీ హైస్కూల్ లో ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో లావనూరు గ్రామానికి చెందిన ఆడపడుచులకు సామూహిక శీమంతం కార్యక్రమం బుధవారం జరిగింది. ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి,ఐసిడీఎస్ సిడిపిఓ ముంతాజ్ బేగం, సూపర్వైజర్ భారతి,ఎంపీహెచ్ఈవో ధనలక్ష్మి, పీహెచ్ఎన్ కళావతి, సారమ్మ, గర్భిణీలకు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకుమారి, సావిత్రి, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ కాపు, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి



**అనంతపురం బ్యూరో అక్టోబర్ 25 (జనసూర్యశ్రీ).** రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే, ఉరవకొండ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి పార్టీ ఇంచార్జ్ విశ్వేశ్వర్ రెడ్డి అనంతపురం పట్టణంలోని తపోవనం ఉన్న పుష్పాంజలి కళ్యాణ మండపం నందు బుధవారం నిర్వహించిన గోవిందరెడ్డి కుమార్తె పెళ్లికూతురు రాధశ్రీ, పెళ్లి కుమారుడు వరుణ్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ కార్యక్రమంలో రాయదుర్గం మాజీ మున్సిపల్ చైర్మన్ గౌని ఉపేందర్ రెడ్డి, హనుమంత రాయుడు మారెన్న తదితరులు పాల్గొన్నారు

## మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ని కలిసిన సుభాష్ గాంధీ



**హిందూపురం టౌన్ అక్టోబర్ 25. (జన సూర్య శ్రీ):** తిరుపతి పట్టణంలో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేసిన హిందూపురం పట్టణం వాల్మీకి సుభాష్ గాంధీ, ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందించి దసరా శుభాకాంక్షలు తెలిపారు, టిడిపి అరాచకాలు, వైసిపి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి పెద్దిరెడ్డి సుభాష్ గాంధీకి సూచించారు, పార్టీ బలోపేతానికి కష్టపడిన వారికి అధిష్టానం గుర్తిస్తుందని హిందూపురం నియోజకవర్గంలో అత్యధిక శాతం వాల్మీకి సామాజిక వర్గం ఉన్నారని దీన్ని దృష్టిలో పెట్టుకొని రాబోయే ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థి కోసం కృషి చేస్తే భవిష్యత్తులో పార్టీ లో ప్రత్యేక స్థానం కల్పిస్తామని మంత్రి పెద్దిరెడ్డి పేర్కొన్నట్లు సుభాష్ గాంధీ తెలిపారు అధిష్టానం ఆదేశాల మేరకు సీఎం జగన్మోహన్ రెడ్డి రెండవసారి సీఎం అయ్యే విధంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ప్రత్యేకంగా హిందూపురం నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగరవేస్తామని సుభాష్ గాంధీ పేర్కొన్నారు

## గుర్రంకొండలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహణ

పాల్గొన్న జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్



**గుర్రంకొండ అక్టోబర్ 25 (జన సూర్య శ్రీ) :** మండల కేంద్రమైన గుర్రంకొండ లో బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల సమస్యలను జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికంగా భూముల రి సర్వేలో సిబ్బంది అలసత్వం చేయడంతో రైతులు ఒకరికొకరు ఘర్షణ పడాల్సి వచ్చిందని రైతులు ఫిర్యాదు చేశారు. రీ సర్వే మాత్రం సంబంధిత సిబ్బంది నిర్లక్ష్యంతో భారీగా అవుతావుకలు చేశారని పలువురు జాయింట్ కలెక్టర్ ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ అహ్మద్, మండల ప్రత్యేక ఆహ్వానితులు విజయేంద్ర, మండల మైనారిటీ నాయకులు జమీర్ అలీ ఖాన్, మండల తహసిల్దార్ ఖాజాబీ, మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు, పలు మండల ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## హిందూపురం టూ టౌన్ సీఐగా "వలీ భాష"



**హిందూపురం టౌన్ అక్టోబర్ 25. (జన సూర్య శ్రీ) :** హిందూపురం టూ టౌన్ సీఐగా వలిభాష బాధ్యతలు తీసుకున్నారు. అనంతపురం జిల్లా లోని డీ. హీరేహాల్ ఎస్సైగా పని చేస్తూ సీఐ పదోన్నతిపై హిందూపురంలో బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజీ పడమని ప్రజలకు అందుబాటులో ఉండి ఉన్నత సేవలు అందిస్తామని చెప్పారు. అసాంఘిక శక్తులపై ప్రత్యేక నిఘా పెడతామన్నారు.

## నూతన గృహప్రవేశాని హాజరైన మాజీ మంత్రి కాలవ



**రాయదుర్గం అక్టోబర్ 25 (జనసూర్యశ్రీ).** రాయదుర్గం పట్టణంలోని బుదవారం 17,వ వార్డులో కొలిమి కరెప్ప నూతనగృహ ప్రవేశం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీమంత్రి టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు అనంతపురం టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు కాలవ శ్రీనివాసులు పాల్గొన్నారు.ఈ నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి విచ్చేసిన మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు శాలువ వేసి పూలమాల తో ఘనంగా సత్కరించారు.టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## 28 పై తోటలో ఆదికవి మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన.





**రాయదుర్గం అక్టోబర్ 25 (జనసూర్యశ్రీ).** రాయదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని పై తోట గ్రామంలో ఈనెల 28న ఆదికవి మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాయదుర్గం 20 వార్డు కౌన్సిలర్ పై తోట సంజీవప్ప ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.27న సాయంత్రం మేళ తాళాలతో 200 మంది మహిళలు కలశాలు డీజే సౌండ్స్ తో భారీ ఊరేగింపుకు కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్క వాల్మీకి కుటుంబ సభ్యులు, శ్రేయోభిలషులు, స్నేహితులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినది కోరారు.

## జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పేకాట స్థావరంపై శెట్టూరు పోలీసుల దాడులు

ఇద్దరు పేకాటరాయుళ్ల అరెస్టు... రూ. 88,500/- నగదు,

19 ద్విచక్ర వాహనాలు స్వాధీనం



**శెట్టూరు అక్టోబర్ 25 (జనసూర్యశ్రీ ) :** జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు శెట్టూరు మండలం బొచ్చుపల్లి గ్రామ పొలాలలోని పేకాట స్థావరంపై ఎస్సై యువరాజు ఆధ్వర్యంలో పోలీసుల దాడులు నిర్వహించారు. కన్నేపల్లి నరసింహా, బొచ్చుపల్లి బాబులను పోలీసులు అరెస్టు చేశారు. మరి కొంత మంది పేకాటరాయుళ్లు అక్కడి నుండీ పరారయ్యారు. పరారైన వారి కోసం పోలీసులు గాలిస్తున్నారు. పేకాట స్థావరం వద్ద రూ. 88,500/- నగదు, 19 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు.

## జిల్లా ఎస్పీ ఆదేశాలతో పోలీసు పిల్లలకు వ్యాసరచన, వక్తృత్వపు పోటీలు



**అనంతపురం బ్యూరో అక్టోబర్ 25 (జనసూర్యశ్రీ).** జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఎ.హనుమంతు, ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజుల పర్యవేక్షణలో ఈరోజు పోలీసు పిల్లలకు వ్యాసరచన, వక్తృత్వపు పోటీలు జరిగాయి. పోలీసు అమర వీరుల వారోత్సవాలలో భాగంగా జిల్లా పోలీసు శాఖ పలు కార్యక్రమాలను నిర్వహిస్తోంది. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో సామాజిక నియమం పైన లైంగిక వేధింపులు నుండి మహిళలను, పిల్లలను రక్షణ అంశంపై పోలీసు పిల్లలకు వ్యాసరచన, వక్తృత్వపు పోటీలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆర్ ఐ రాముడు, ఆర్ ఎస్ ఐ బాలాజీ నాయక్ లు పాల్గొన్నారు.

## ఇటీవల మృతి చెందిన హెూంగార్డు కుటుంబానికి రూ. 15 వేల ఆర్థిక సాయం

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మృతుడి కుటుంబానికి

చెక్కును అందజేసిన ఏ.ఆర్ అదనపు ఎస్పీ



**అనంతపురం బ్యూరో అక్టోబర్ 25 (జనసూర్యశ్రీ) :** ల్లాలో ఇటీవల మృతి చెందిన హెూంగార్డు మారెన్న కుటుంబానికి రూ. 15 వేల ఆర్థిక సాయం అందించారు. జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు మృతుడి భార్య నాగమణికి చెక్కును ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఎ.హనుమంతు అందజేశారు. మారెన్న చనిపోయాక ఇతని భార్య నాగమణికి కారుణ్య నియామకం కింద హెూంగార్డు ఉద్యోగం ఇచ్చిన విషయం తెలిసిందే. తాజాగా... హెూంగార్డు సెంట్రల్ వెల్ఫేర్ ఫండ్ నుండీ రూ. 15 వేల చెక్కును ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజు, ఆర్ ఐ హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు.



**రాయదుర్గం అక్టోబర్ 25 (జనసూర్యశ్రీ).:** రాయదుర్గం పట్టణంలోని కొలిమి కరియన్న నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి బుధవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజలు ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి మాజీ ఎమ్మెల్యే సుధాకర్



**మడకశిర అక్టోబర్ 25 (జనసూర్య శ్రీ) :** మండల పరిధిలోని సి కొడిగేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నల్ల నాయన పల్లి, కేతిపల్లి గ్రా మంలో కాంగ్రెస్ పార్టీ ముందడుగు కార్యక్రమం మూడ వరోజు నిర్వహించారు. అనం తరం మాజీ ఎమ్మెల్యే కే సుధాకర్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంజునాథ్ నాయకులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కే సుధాకర్ మాట్లాడుతూ గత రెండు ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాన్ని ఎండగ డుతు కాంగ్రెస్ పార్టీ ముందడుగు కోసం ప్రజల ఆశీస్సులు కోరారు. ఈ కార్యక్రమానికి ప్రజలు సానుకూలంగా స్పందించడం ఎంతో సంతోషాన్ని నింపుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, బాబు, ఉగ్రప్ప, రామకృష్ణ, స్థానిక నాయకులు జయరాము, భరతు, వెంకట్ రంగారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, భారీగా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


## ఎస్సీ కాలనీకి తాగునీటి బోరు



**ఆర్ ఎస్ కొండాపురం అక్టోబర్ 25 (జనసూర్య శ్రీ ):** కొండాపురం గ్రామంలోని ఆర్ అండ్ ఆర్ ఎస్సీ కాలనీలో నూతనంగా తాగునీటి బోరు వేశారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కో ఆప్షన్ మెంబర్ మహబూబ్ బాషా, బుధవారం తాగునీటి బోరు వేయించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వినోద్ కుమార్ రెడ్డి, అబ్దుల్ గఫూర్, మనోహర్ బాబు, ప్రసాద్, సుబ్బారావు, సుదర్శన్,తదితరులు పాల్గొన్నారు.

## ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయం..

డిసిసి అధ్యక్షుడు అల్లాబక్షు ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న రెడ్డి సాహెబ్..



**మదనపల్లి అక్టోబర్ 25 (జన సూర్య శ్రీ ) :** అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో ఎంతో అట్టహాసంగా జరిగిన డిసిసి అధ్యక్షుడు అల్లాబక్షు ప్రమాణస్వీకారంలో మదనపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రెడ్డి సాహెబ్ పాల్గొన్నారు. బుధవారం రాయచోటిలో జరిగిన డిసిసి అధ్యక్షుడు అల్లాబక్షు ప్రమాణ స్వీకారం రాష్ట్ర, జిల్లాస్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ భారతదేశంలో రోజురోజుకు కాంగ్రెస్ పార్టీ పుంజుకుంటుందని చెప్పారు. మొన్న జరిగిన కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయభేరి మోగించిందని తెలిపారు. మరో నెల రోజుల్లో జరిగే ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మరో మారు విజయ దుందుభి మోగించడం ఖాయమని తెలిపారు. కాబోయే భారత దేశ ప్రధాని రాహుల్ గాంధీనే అని స్పష్టం చేశారు. అనంతరం రెడ్డి సాహెబ్ ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.


## సెట్టూరు పాఠశాల విద్యార్థి అదృశ్యం.

-విద్యార్థి తండ్రి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు.



**కుందుర్పి, సెట్టూర్, అక్టోబర్, 25, ( జనసూర్య సూర్యశ్రీ):-** మండల పరిధిలోని అయ్యగార్లపల్లి గ్రామానికి చెందిన పాఠశాల విద్యార్థి బొమ్మలాట, శాంతరాజ్ కనిపించకుండా అదృశ్యమైనారు. తన కుమారుడు మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల నుండి కనిపించకుండా అదృశ్యమయ్యారని విద్యార్థి తండ్రి బొమ్మలాట ,కుమార్ స్థానిక పోలీస్ స్టేషన్లో బుధవారం ఫిర్యాదు చేశారు. విద్యార్థి తండ్రి కుమార్ ఈ ఘటనపై తెలిపిన మరిన్ని వివరాలు ఇలా. తమ స్వగ్రామము అయ్యగార్లపల్లి. ఈ విద్యార్థి తన కుమారుడు సెట్టూరు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యాభ్యాసం చేస్తున్నారు. విద్యార్థి ఆచూకీ కోసం పలు చోట్ల ఆరా తీసిన జాడ కానరాలేదన్నారు. దీంతో తాము కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నామన్నాడు. కనపడకుండా అదృశ్యమైన విద్యార్థి ఎక్కడైనా ఎవరికైనా ఆచూకీ కనిపిస్తే 63 62 21 78 45 చరవాణి నెంబర్ కు, కానీ పోలీసులకు కానీ సమాచారం చేరువేయాలని విద్యార్థి తల్లిదండ్రులు కోరారు. విద్యార్థి తండ్రి కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై యువరాజ్ తెలిపారు.

## ఆర్టీసీ బస్సు, కారు ఢీ..11మందికి గాయాలు.



**రాయదుర్గం గ్రామీణం అక్టోబర్ 25. ,(జనసూర్యశ్రీ ) :** రాయదుర్గం మండల పరిధిలోని మల్లాపురం గ్రామం వద్ద ఉన్నా కుంటి మారెమ్మ గుడి దగ్గర ఆర్టీసీ బస్సు, కారు ఢీ కొని 11మందికి తీవ్రంగా గాయపడ్డారు. రాయదుర్గం నుండి బళ్ళారి వెళ్తున్న ఆర్టీసీ బస్సు.. బళ్ళారి నుండి రాయదుర్గం వైపు వస్తున్న కారు ఢీ కొన్నాయి..బస్సు లో ప్రయాణిస్తున్న 7మంది ప్రయాణికులకు , కారులో ఉన్నా నలుగురికి తీవ్రంగా గాయపడ్డారు, వీరికి చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# పేదలకు భారీగా భూ పంపిణీ చేసిన ఘనత సిపిఐదే.

-నియోజకవర్గంలో 45,000లు భూములు పంపిణీ.

-మహోన్నత భూ పోరాట కేంద్రంగా బెస్తరపల్లి.

-పోరాట యోధులకు చిహ్నంగా బెస్తరపల్లిలో అమరవీరుల స్థూపం నిర్మాణం.

-సిపిఐ కళ్యాణదుర్గం నియోజకవర్గ కార్యదర్శి, గోపాల్.

**కుందుర్పి, అక్టోబర్, 25 (జనసూర్య శ్రీ ):-** భారత కమ్యూనిస్టు పార్టీ ఖిల్లా అయిన కళ్యాణదుర్గం నియోజకవర్గంలో 45 వేలకు పైగా శివాయి జమ భూములను పేదలకు భూ పంపిణీ చేసిన ఘనత సిపిఐ దేనని, పోరాట యోధులకు చిహ్నంగా బెస్తరపల్లి శాఖ ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపం నిర్మాణం చేపట్టినట్లు సిపిఐ కళ్యాణదుర్గం నియోజకవర్గ కార్యదర్శి జి,,గోపాల్ ,సహాయ కార్యదర్శి ,బి,నరసింహులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని బెస్తరపల్లి గ్రామంలో సీనియర్ నాయకులు, బి.కే. గోపాల్ అధ్యక్షతన బెస్తరపల్లి సిపిఐ శాఖ సమావేశం జరిగింది. ఈసమవేశంలో గోపాల్ పాల్గొని వారు మాట్లాడారు. వేలాది ఎకరాలు భూమిని పేద ప్రజలకు పంచిన ఘనత కమ్యూనిస్టులదే అన్నారు. జిల్లాలోని ఉద్యమాల పురిటి గడ్డగా వెలసిన బెస్తరపల్లి కేంద్రంగా మహోన్నత పోరాటం జరిగిందని పేర్కొ న్నారు. బెస్తరపల్లి పాఠశాల, హాస్టల్, వందలాది ఇల్లు ,కమ్యూనిస్టుల పోరాటాల ద్వారా ఏర్పడ్డాయని వారు గుర్తు చేశారు. పోరాట యోధులకు చిహ్నంగా బిస్తరపల్లిలో అమరుల స్తూపం ఏర్పాటు చేస్తున్నట్లు వారు ప్రకటించారు. ఈ సమావేశంలో నాయకులు ఓబుళపతి, చలపతి, గంగాధర, రామదాసు సిద్ధప్ప,దేవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



# రైతులను ఆదుకోవడంలో...

# ప్రభుత్వాలు నిర్లక్ష్యంతోనే కొనసాగుతున్న రైతన్న వలసలు....

-ఇకనైనా రైతు వలసలును చెక్ పెట్టాలి.

-జిల్లాలో కరువు చాయలు. -ఎండిపోయిన వేరుశనగ పంట.

- ఎకరాకురూ, 30,000లును ఇన్పుట్ సబ్సిడీ యివాలి.

-ఉద్యమాలను ఉధృతం చేస్తాం.

-వేరుశనగ పొలాలను పరిశీలిన

**కుందుర్పి, అక్టోబర్ ,25, (జనసూర్య శ్రీ):-** జిల్లాలో కరువు పరిస్థితుల దృష్ట్యా కరువు తాండవిస్తున్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవడంలో నిర్లక్ష్యంతో వ్యవహరించగా, రైతు వలసలు ఇతర ప్రాంతాలకు వెళుతున్నారని ఏపీ రైతు సంఘం నాయకుడు, హరిదాసులు, బి, కే ,యం, నాయకులు, తిరుపాల్, సిపిఐ నాయకులు, పేర్కొన్నారు. మండల పరిధిలోని బసాపురం గ్రామంలో బుధవారం రైతు కార్మిక సంఘం నాయకులు , సిపిఐ, బి కే యం, నాయకులు, రైతు ముద్దప్ప పొలాన్ని పరిశీలించారు. రెండెకరాల ముద్దపప్పు పొలంలో ఒక బస్తా వేరుశనగ సాగుకు ఇతర ఖర్చులతో చేరి 50 వేలు వెచ్చించారన్నారు. సకాలంలో వర్షాలు రాకపోగా వేరుశనగ పంట ఎండిపోయిన దుస్థితి నెలకొందని రైతు ముద్దప్ప ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బి,టి తిరుపాల్ హరిదాసులు మాట్లాడారు. అనంత జిల్లాలో కరువు కాటకాలతో సతమత మైయాల తల్లిడల్లి పోతుంది అన్నారు. జిల్లాలో రైతాంగల పరిస్థితి నానాటికి తీవ్ర అద్వాన్న పరిస్థితినీ ఎదుర్కొంటున్నారన్నారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా బోరు బావుల సైతం నీరు జాడలేక పంటలన్నీ నిలువునా ఎండిపోయాయని గుర్తు చేశారు. బసాపురం గ్రామంలో నేడు ఎండిపోయిన వేరుశనగ పంటను తిలకిస్తే ఎవరికైనా గుండె తర్కబోతుందన్నారు. రైతన్నల పరిస్థితి నేడు దయనీయంగా నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పెట్టిన పెట్టబడులు సైతం వెనక్కి రాలేదన్నారు. చివరకు సాగుచేసిన పంట ఎండిపోగా ,మూగ పశువులకు మేత లేక రైతుల ఆందోళన చెందుతున్నారు. రైతన్నలకు ఉపాధి చూపించేలా వలసలను చెక్కు పెట్టాలని కోరారు. రైతులకు ఒక ఎకరా రూ,30,000 ఇన్పుట్ సబ్సిడీ చొప్పున 5 ఎకరాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు రైతులను నిర్లక్ష్యం వీడి ఆదుకోకపోతే సిపిఐ పార్టీ అనుబంధ సంస్థ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన ఉద్యమాలను ఉధృతం చేస్తామని వారి ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ,సిలింగప్ప ,రైతు సంఘం అధ్యక్షుడు, రవి, విరుపాక్షి ,ఎం,రఘువీర ,రాజ్ కుమార్ ,మహేష్, హనుమంతరాయుడు, యువరాజు ,మల్లన్న ,ఓబన్న తదితరులు పాల్గొన్నారు.



# ఇంకెప్పుడు ఆదివాసీ గ్రామాలకు స్వాతంత్రం

రోడ్లు అద్వానంగా ఉన్న పట్టించుకోనే నాథులు లేరా.

ఆదివాసీ పరిరక్షణ సమితి స్వామి ఆరోపణ.

**అనంతగిరి (అల్లూరి జిల్లా) అక్టోబర్ 25 (జన సూర్య శ్రీ):-** అనంతగిరి మండలం పెదబిడ్డ పంచాయతీ డి బంధవలస గ్రామంలో రోడ్డు సమస్య ఉన్న పాటించు కొని మండల నాయకులు ఎంపీపీ జడ్పీటీసీ స్వతంత్రం వచ్చి 77 ఏళు అవుతుంది కానీ ఈ గ్రామానికి స్వతంత్రం రాలేదు. ఇంకెప్పుడు మా ఊర్లో స్వాతంత్రం వచ్చేది. మా బ్రతుకులు ఇంతేనా ఇంకెప్పుడు మారవా మా బ్రతుకులు ఇలానే ఉండిపోతాయా ఎంపీపీ జడ్పిటిసి వాళ్ళు మా సమస్యలను పరిష్కరించరా రాజకీయం నాయకులు మమ్మల్ని పట్టించుకోరా ఓట్లు అడిగే నాయకులు ఉన్నారు గానీ మా గ్రామం సమస్యలు పరిష్కరించడానికి నాయకులు లేరు. తరాలు మారిన యుగలు మారిన మా గ్రామం ఇలానే ఉండిపోవాలా చెప్పండి మండల పరిషత్ జిల్లా పరిషత్ నిధులు ఎక్కడికి పోయాయి ఎంపీపీ జడ్పీటీసీ ఎంపీటీసీ సర్పంచులు వార్డు మెంబర్లు ఏం చేస్తున్నారు ఇంకెప్పుడు సమస్యల్ని పరిష్కరించరా. ఇంకెప్పుడు మా జీవితాని పరిష్కారం లేదా ఆదివాసీ పరిరక్షణ సమితి సభ్యుడు సోమేల స్వామి మండిపడ్డారు.





## ముస్లింలకు మేలు చేస్తున్న వైసీపీకి మరో మారు అండగా నిలుద్దాం

సామాజిక సాధికార బస్సు యాత్ర జయప్రదం చేద్దాం

వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు సైఫుల్లా బేగ్



**అనంతపురం. కలెక్టరేట్ అక్టోబర్ 25 (జనసూర్యశ్రీ) :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సామాజిక న్యాయం వల్ల ముస్లిం మైనార్టీలకు అత్యధికంగా మేలు చేకూరుతున్నదని వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు సైఫుల్లా బేగ్ పేర్కొన్నారు. బుధవారం అయన విలేకరులతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి అన్ని వర్గాల సంక్షేమము అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సుపరిపాలనను అందిస్తున్నారన్నారు. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ముస్లిం మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించి విద్య ఉద్యోగ అవకాశాలు ముస్లిం మైనార్టీలకు చేరువ చేశారన్నారు. అదే స్ఫూర్తితో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తున్నారని పేర్కొన్నారు. అందులో భాగంగానే డిప్యూటీ సీఎం, డిప్యూటీ మండలి చైర్మన్, ఎమ్మెల్యే ఎమ్మెల్సీ పదవులలో రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా ముస్లిం మైనార్టీలకు అవకాశం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మాత్రమే దక్కుతోంన్నారు. అదే స్ఫూర్తితో అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నగరంలో తొలిసారిగా ముస్లిం మైనార్టీలకు మార్కెట్ యార్డ్ చైర్మన్, నగర మేయర్, నగరంలో పదిమందికి కార్పొరేటర్లుగా అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. టీడీపీ ఐదేళ్ల పాలనలో చేసింది ఏమి లేదని,వైసీపీ పాలనలో రూ. 23 వేల కోట్లు వివిధ సంక్షేమ పథకాలకు నిధులు వెచ్చించారని గుర్తు చేశారు. మరోమారువైసిపిఅధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రజలకు వైసీపీ ప్రభుత్వంలో చేసిన మేలును వివరించే సామాజిక సాధికార బస్సు యాత్ర కార్యక్రమంలో భాగంగా బుక్కరాయసముద్రంలో గురువారం జరగనున్న బహిరంగ సభకు పెద్ద ఎత్తున ముస్లిం మైనార్టీలు తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన ఈ.సందర్భంగాపిలుపునిచ్చారు.

## ప్రజల ఆరోగ్యం బాగుండాలనే జగనన్న ఆరోగ్య సురక్ష



టౌన్ కన్వీనర్ కేశవరెడ్డి

**కనేకల్ జన సూర్య శ్రీ అక్టోబర్ 25 :** కనేకల్ పట్టణంలోని ఒకటో సచివాలయం నందు బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేజర్ పంచాయతీ సర్పంచ్ ఫారెక్స్ నిర్మల జెడ్పిటిసి పద్మావతి విచ్చేశారు. ఈ సందర్భంగా టౌన్ కన్వీనర్ కేశవరెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం బాగుండాలనే ఉద్దేశంతోనే ఆనాడు దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఇప్పుడు ఆయన తనయుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఒక ఇల్లు సక్రమంగా ఏ బాధలు లేకుండా నడవాలంటే ఇంట్లో వాళ్ళు ఆరోగ్యంగా ఉండాలి. అనేక జబ్బులతో అనేక కుటుంబాల సతమతమవుతున్న వీరిని ఆరోగ్యంగా ఉంచాలనే ఉద్దేశంతోనే జగనన్న సురక్ష ఆరోగ్య పథకం ప్రవేశపెట్టినట్లు తెలిపారు . ఇప్పటికే ఎన్నో పథకాలు పెట్టి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాడు అన్నారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎల్లప్పుడు ఏదో ఒకటి ప్రజలకు చేయాలన్న తపనతోనే దృఢ సంకల్పంతోనే ముందుకెళున్నాడని 2024 ఎన్నికల్లో ప్రజలందరూ దీవించి మరోసారి ముఖ్యమంత్రి అయ్యేలా చూడాలన్నారు. కార్యక్రమంలో వైస్ సర్పంచ్ నబిషా. కో ఆప్షన్ సభ్యుడు చిన్న శర్మాస్. మండల కన్వీనర్ ఆలూరు చిక్కన్న. మాబు పీరా హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ తల్లిపాల వారోత్సవాల నిర్వహణలో దేశంలోనే సత్తా చాటిన అనంత జిల్లా

**ప్రపంచ బ్రెస్ట్ ఫీడింగ్ వీక్ – 2023 ఫలితాల్లో దేశంలోనే అనంతపురం జిల్లాకు 3వ స్థానం**

**ఢిల్లీ, బిపిఎన్ఐ నుంచి జిల్లా ఐసిడిఎస్ పిడికి మెయిల్ ద్వారా సమాచారం అందజేత**

**జిల్లాలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పూర్తి అత్యుత్తమ స్థాయిలో నిర్వహించడంపై జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి నిరంతర పర్యవేక్షణ**

**తల్లిపాల వారోత్సవాల నిర్వహణలో దేశంలోనే అనంత జిల్లా 3వ స్థానంలో నిలవడం ఎంతో గొప్పది**

**జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**

**జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమర్థవంతంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహించాం బిఐసిడిఎస్ పిడి బి.ఎన్. శ్రీదేవి**

**అనంతపురం, బ్యూరో అక్టోబర్ 25 (జనసూర్యశ్రీ) :** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల నిర్వహణలో అనంతపురం జిల్లా దేశంలోనే 3వ స్థానంలో నిలిచింది. ప్రపంచ బ్రెస్ట్ ఫీడింగ్ వీక్ – 2023 ఫలితాల్లో దేశంలోనే అనంతపురం జిల్లా సత్తాచాటి 3వ స్థానం కైవసం చేసుకుంది. ఈ మేరకు బుధవారం ఢిల్లీ, బిపిఎన్ఐ (బ్రెస్ట్ ఫీడింగ్ ప్రమోషన్ నెట్వర్క్ ఆఫ్ ఇండియా) నుంచి జిల్లా ఐసిడిఎస్ పిడి బి.ఎన్. శ్రీదేవికి ఈమెయిల్ ద్వారా సమాచారం అందజేశారు. జిల్లాలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి నిరంతర పర్యవేక్షణ చేయడంతో పూర్తి అత్యుత్తమ స్థాయిలో వారోత్సవాలను ఐసిడిఎస్ అధికారులు నిర్వహించడం జరిగింది. దేశంలోనే ఉత్తమ స్థాయిలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహించగా, అనంత జిల్లా మూడో స్థానంలో నిలవడం జరిగింది. ఈ సంవత్సరం ఆగస్టు 1వ తేదీ నుండి 7వతేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాన్ని దేశవ్యాప్తంగా జరుపుకున్నారు. ఈ ఏడాది "ఎనేబుల్ బ్రెస్ట్ ఫీడింగ్ ,మేకింగ్ ఎ డిఫరెన్స్ ఫర్ వర్క్ పేరెంట్స్" అనే థీమ్ తో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహించడం జరిగింది. దేశంలోని 14 రాష్ట్రాల నుంచి బిపిఎన్ఐకు మొత్తం 77 నివేదికలు అందడం జరిగింది. అందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి 6 రకాల ఎంట్రీలు పంపడం జరిగింది. అనంతపురం జిల్లా నుంచి కూడా జిల్లాలోని 2,302 అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పూర్తిస్థాయిలో నిర్వహించడం జరిగిందని ఐసిడిఎస్ పిడి నివేదిక పంపించారు. నివేదికలను అంచనా వేయడానికి బిపిఎన్ఐ అసెస్మెంట్ కమిటీని ఏర్పాటు చేశారు. దేశం మొత్తం అందిన 77 నివేదికలలో బిపిఎన్ఐ లైఫ్ మెంబర్ డాక్టర్.శోబా సూరి, నేషనల్ ట్రైనర్ మనీష్ కుమార్, ప్రోగ్రామ్ ఆఫీసర్ వీణా రావత్ ల నిపుణుల బృందం 20 మంది విజేతలను ఎంపిక చేసింది. అందులో ఢిల్లీకి చెందిన డిపార్ట్మెంట్ ఆఫ్ కమ్యూనిటీ మెడిసిన్ (యుసిఎంఎస్ %ఒ% జిటిబి హాస్పిటల్) దేశంలోనే 1వ స్థానంలో నిలవగా, మహారాష్ట్రకు చెందిన నిరమయ హెల్త్ ఫౌండేషన్ 2వ స్థానంలో నిలిచిందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపురం మహిళా అభివృద్ధి ,సంక్షేమ శాఖ దేశంలోనే 3వ స్థానంలో నిలిచింది. అలాగే 4వ స్థానంలో తమిళనాడు, 5వ స్థానంలో తెలంగాణ రాష్ట్రంలోని శాఖలు నిలిచాయి. ఈ విషయమై ఢిల్లీ, బిపిఎన్ఐ కమ్యూనికేషన్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వీణా రావత్ ఈమెయిల్ ద్వారా సంబంధిత సమాచారాన్ని అనంతపురం ఐసిడిఎస్ పిడికి బుధవారం పంపించారు. తల్లిపాల వారోత్సవాల నిర్వహ ణలో దేశంలోనే అనంత జిల్లా 3వ స్థానంలో నిలవడం ఎంతో గొప్పది బిజిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి మాట్లాడుతూ ప్రపంచ తల్లిపాల వారోత్సవాల నిర్వహణలో అనంతపురం జిల్లా దేశంలోనే 3వ స్థానంలో నిలవడం ఎంతో గొప్ప విషయం అన్నారు. జిల్లాకు దేశవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు రావడం గర్వించదగ్గదన్నారు. జిల్లాలోని ఐసిడిఎస్ పిడి, సిడిపిఓలు, అధికారులు, సిబ్బంది ఈ ఏడాది ఆగస్టు 1వ తేదీ నుండి 7వతేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాన్ని పకడ్బందీగా నిర్వహించారన్నారు. ఢిల్లీ, బిపిఎన్ఐ నుంచి ప్రపంచ బ్రెస్ట్ ఫీడింగ్ వీక్ ఫలితాలు – 2023 విడుదల కావడం జరిగిందని, అందులో అనంతపురం జిల్లా మూడో స్థానంలో నిలిచిందన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాన్ని బాగా చేసి దేశవ్యాప్తంగా జిల్లాకు పేరు రావడానికి కష్టపడి పనిచేసిన ఐసిడిఎస్ పిడి, అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించారు. తల్లీబిడ్డల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని, గర్భిణీలు, బాలింతలకు ఇంటి వద్దకే పౌష్టికాహారం అందించడం జరుగుతోందన్నారు. జిల్లాలోని 11 ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలో, 2,302 అంగన్వాడీ కేంద్రాల పరిధిలో గర్భిణీలు, బాలింతలకు లబ్ధి చేకూరుతోందన్నారు. తల్లి ముర్రుపాలే బిడ్డకు శ్రీరామరక్ష అని తల్లిపాల వారోత్సవాలపై జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అందుకు ఫలితంగా ఈరోజు ప్రపంచ బ్రెస్ట్ ఫీడింగ్ వీక్ ఫలితాలలో దేశంలోనే మన జిల్లా మూడో స్థానంలో నిలవడం సంతోషించదగ్గ విషయం అన్నారు.



జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమర్థవంతంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహించాం బిఐసిడిఎస్ పిడి బి.ఎన్. శ్రీదేవి ఈ సందర్భంగా ఐసిడిఎస్ పిడి బి.ఎన్. శ్రీదేవి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలో సమర్థవంతంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహించామన్నారు. ఆగస్టు ఒకటవ తేదీ నుంచి 7వతేదీ వరకు వారం రోజులపాటు జిల్లాలో మొత్తం అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాలు ఇవ్వడం ప్రారంభించడం: ఒక వైవిధ్యాన్ని చూపడం అనే థీమ్తో తల్లిదండ్రుల కోసం వివిధ కార్యక్రమాలను నిర్వహించామన్నారు. అందులో ఉమ్మడి గృహ సందర్శనలు, హాస్పిటల్, కార్యాలయ సందర్శనలు, అవగాహన సమావేశాలు, ర్యాలీలు, ప్రదర్శనలు, పోటీలు, అభినందనలు, సమస్యల గుర్తింపు, విస్తృత ప్రచారం చేయడం లాంటి కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఇందుకు సంబంధించిన జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలపై నివేదికను ఢిల్లీ, బిపిఎన్ఐ వారికి అందించామని, బిపిఎన్ఐ వారు ప్రపంచ బ్రెస్ట్ ఫీడింగ్ వీక్ ఫలితాలు 2023ను ప్రకటించగా, మన అనంతపురం జిల్లా దేశంలో మూడో స్థానంలో నిలిచిందన్నారు. ఈ విషయమై తమకు మీ ఈమెయిల్ ద్వారా సమాచారం అందించారని, ఇందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. దేశంలోనే జిల్లా మూడో స్థానంలో నిలిచేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# పోలీసులు నిర్లక్ష్యం వీడి బాధ్యతగా పనిచేయాలి .

**జిల్లా ఎస్పీ మాధవరెడ్డి**

**పుట్టపర్తి రూరల్, అక్టోబర్ 25, (జన సూర్యశ్రీ) :** పోలీస్ శాఖలో నిర్లక్ష్యం వీడి బాధ్యతగా పని చేసి రౌడీ షీటర్ల పై ప్రత్యేక దృష్టి పెట్టి కేసులలో పురోగతి సాధించాలని జిల్లా ఎస్పీ మాధవరెడ్డి పేర్కొన్నారు.మట్కా, గ్యాంబ్లింగ్ ,అక్రమ మద్యమంపై ఉక్కు పాదం మోపండి.ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో పోలీస్ వ్యవస్థ అప్రమత్తంగా ఉండాలి...పిటిషన్లను సత్వరమే పరిష్కరించేలా ప్రతి పోలీస్ అధికారి బాధ్యతగా వ్యవహరించి, కేసులలో పురోగతి ఉండాని, జిల్లాలో క్రైమ్ రేట్ ను పూర్తిగా తగ్గించాలని , రౌడీ షీటర్స్ కదిలికలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మట్కా గ్యాంబ్లింగ్ అక్రమ మద్యం అక్రమ ఇసుక రవాణాలను పూర్తిగా అరికట్టే విధంగా పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. సిబ్బందిని యాక్టివ్ చేయాలని మఫ్టీలో తిప్పి ఆయా ప్రాంతాల్లో ఎవరెవరు కొత్త వ్యక్తులు వచ్చారో సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. పోలీస్ శాఖకు మంచి పేరు తెచ్చే విధంగా పోలీస్ వ్యవస్థ ముందుకెళ్లాలని ఎస్పీ మాధవ్ రెడ్డి పోలీస్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్పీ మాధవ్ రెడ్డి ఆధ్వర్యంలో నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి జిల్లా పోలీస్ అధికారులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూఇటీవల కాలంలో పలు కేసులలో దోషుల కి శిక్ష పడటం శుభ పరిణామం అని తద్వారా పోలీసుల పై ప్రజలలో నమ్మకం పెరుగుతుందని, కావున సిబ్బంది కూడావిధి నిర్వహణ లో బాగంగా నేరాల్లో పాలు పంచుకున్న వారు ఎవరైనా ఎంతటి వారైన సరే చట్టం ద్వారా వారికి శిక్ష పడేలా దర్యాప్తు చేయాలని కేసులు కోర్టు ల్లో వీగిపోకుండ పటిష్ట చర్యలు తీసుకోవాలని, అందుకోసం కేసుల విషయం లో ఫైర్ రిజిస్టర్ చేయడం మొదలు కొని, ఎక్కడ కూడా అలసత్వం ప్రదర్శించకుండా కేసు పూర్తి చేయాలని పలు కేసులలో పై కోర్టు లు ఇస్తున్న తీర్పులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటికి అనుగుణంగా తరువాత కేసులలో ముందుకు సాగాలని ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సిబ్బంది అందరూ అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, బందోబస్తు వేసినప్పుడు సిబ్బంది ఉన్నారా లేదా అన్న విషయాలను పోలీసు అధికారులు గమనించాలన్నారు. గ్రామా లలో కాటన్ చర్చ్ నిర్వహిం చాలన్నారు. అందరూ పెండిం గ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వీలైనంత వరకు వాటిని తగ్గించాలని,అలాగే జా తీయ రహదారులపై జరుగు తున్న రోడ్డు ప్రమాదాల నియం త్రణకు పోలీస్ సిబ్బంది జాగ్ర˘త్తలు తీసుకోవాలని కిందిస్థా్యి పోలీస్ సిబ్బంది,పోలీసు అధికారులు అందరూ




విధులు పారదర్శకంగా నిర్వహిం చిప్రజలలో పోలీసుల పట్ల విశ్వాసం పెంపొందేల మెలగాలన్నారు.సామాన్యుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతగా కృషి చేయాలని , ఎవరైనా బాధలతో పోలీస్ స్టేషన్లో కి వచ్చినప్పుడు లేదా పిటిషన్లు ఇచ్చినప్పుడు అటువంటి వాటిపై నిర్లక్ష్యంగా ఉండకూడదనిపోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో నమ్మకం కలిగేలా వ్యవహరించాలి అన్నారు. రౌడీ షీటర్లు పాత నేరస్తులపై నిఘా కొనసాగించాలి. అనుమానాస్పదతో మృతి చెందిన కేసులలో పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి.మహిళలు ,చిన్నారులపై అఘాయిత్యాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి.మట్కా , గ్యాంబ్లింగ్ అక్రమ మద్యం ఇసుక ఎర్రచందనం , ఎన్ డి పి ఎస్, కేసులను ప్రాధాన్యతగా పరిగణించి తగు చర్యలు ఉండాలి. పోక్స్ కేసుల్లో ప్రొసీజర్ ల్యాప్స్ ఉండకూడదు. పోలీసు వ్యవస్థపై నమ్మకం కలిగేలా పని చేయాలని సూచించారు. ప్రజలలో పోలీసు పట్ల విశ్వాసం పెంపొందేలా మెలగాలి. సామాన్యుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతగా కృషి చేయాలి. ఏవైనా సంఘటనలు జరిగినప్పుడు కానీ ఎవరైనా బాధలతో పోలీసు స్టేషన్లకు వచ్చినప్పుడు కానీ లేదా పిటీషన్లు ఇచ్చినప్పుడు నిర్లక్ష్యంగా ఉండకండి. వారితో ముఖాముఖిగా మాట్లాడాలని, లోతుగా విని సమస్యల పరిష్కారానికి చట్టపరంగా ముందుకెళ్లాలని, పోలీసు వ్యవస్థ పట్ల ప్రజల్లో నమ్మకలిగేలా వ్యవహరించాలని. వేరే రాష్ట్రాల నుండీ వచ్చి ఇక్కడ ఉంటున్న వారి పరిస్థితులు , గతంలో దొంగతనాలు చేసిన వారి ఫోటోలను స్టేషన్లో సిడి ఫైల్లో ఏర్పాటు చోరీలు జరిగినప్పుడు వెంటనే వారిని గుర్తించవచ్చున్నారు. రౌడీ షీటర్లు గంజాయి సరఫరా చేసే వ్యక్తులపై దృష్టి పెట్టడమే కాక వాటిని కుక్కటి వేళ్ళతో పెకలించాలని ఎస్పీ ఆదేశించారు. నాలుగు రోడ్ల కూడలిలో పబ్లిక్ మీటింగులు నిర్వహించినప్పుడు విఐపి లు వెళ్లే విధంగా ఒక రోడ్డును పూర్తిగా పోలీసుల అధీనంలో పెట్టుకోవాలని అప్పుడే ఎటువంటి అంతరాయాలు జరగకుండా ఉంటాయన్నారు.జీవన విధానాలపై దృష్టి పెట్టాలిని రౌడీషీటర్లు, పాత నేరస్తులపై నిఘా కొనసాగించాలి. మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి. మట్కా, ఎర్రచందనం, ఎన్ డి పి ఎల్ కేసులను ప్రాధాన్యతగా పరిగణించి తగు చర్యలుండాలని. ఫోక్సో కేసుల్లో ప్రొసీజర్ ల్యాప్స్ ఉండకూడదు.ఎస్సీ ఎస్టీ కేసులలో దర్యాప్తు కేసు ఫైల్ నిర్వహణ సాక్షులు విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేయాలని ఎస్పీ స్పష్టం చేశారు. ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో జిల్లా పోలీస్ శాఖ అందరూ సమన్వయంతో పనిచేసి మంచి ఫలితాలు సాధించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పి తో పాటు, జిల్లా అదనపు ఎస్పీ,విష్ణ జిల్లా పరిది లోని ఎస్డిపిఓలు, వాసుదేవన్ ,కన్జక్షన్ శ్రీనివాసులు , పీరా, సి ఐ లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సత్యసాయి జిల్లాలోని 32 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి



**ఓబులదేవర చెరువు అక్టోబర్ 25(జనసూర్య శ్రీ) :** గత నాలుగు ఏళ్ళు నుండి రైతులు పెట్టిన పెట్టుబడి కూడా చేతికి రాక రైతులు నష్టపోతూనే ఉన్నారని వీరినిఆదుకోవాలని కోరుతూ బుధవారం తాహసిల్దార్ రామనాథ్ రెడ్డి కు వామపక్షాలైన సిపిఎం, సిఐటి నాయకులు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం నాయకుడు వెంకటరమణ సిఐటియు మండల అధ్యక్షుడు కుల్లాయప్ప గత నాలుగేళ్లుగా పంట చేతికొచ్చే సమయానికి ప్రకృతి వైపరీత్యాల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారనీ ,రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామన్న ప్రభుత్వాలు,నామమాత్రపు సాయం కొంతమందికి మాత్రమే ఇచ్చి రైతులు విస్మరిస్తున్నారన్నారు . రైతులకు శాశ్వత పరిష్కారం చూపడం లేదన్నారు..కావున రైతులకు అన్ని రకాల అప్పులు మాఫీ చేయాలన్నారు..ఈ సంవత్సరం రైతులు పంట సాగు చేసుకోవడం కోసం భూమిని చదును చేసి విత్తనాలు,ఎరువులు ఒక ఎకరానికి 25000 పైన ఖర్చు చేసి పంట సాగు చేశారు.విత్తన సమయంలో వర్షం రాక చాలా మంది రైతులు విత్తన మేయలేక సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గి బీడు భూములుగా మారి రైతులు పెట్టుబడి నష్టపోయారు.కావున సాగు కోసం పెట్టుబడి పెట్టి నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేల రూపాయలు చొప్పున పరిహారం ఇవ్వాలి.సాగు చేసి పంటలు ఎండిపోయి,నష్టపోయిన రైతులకు వేరుశనగ,మొక్కజొన్న, లాంటి పంటలకు స్కిల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం ఎకరానికి 40000.00 నలభై వేల రూపాయలు పరిహారం ఇవ్వాలి.హార్టికల్చర్ పంటలు వర్షం లేక భూగర్భ జలాలు అడుగంటి పండ్ల తోటలు బొప్పాయి, చీని,టమోట,మిరప ఇతర పంటలకు ఎకరానికి 40 వేల రూపాయలు చొప్పున పరిహారం ఇవ్వాలి.మల్బరీ రైతులకు రావలసిన ఇన్సెంటివ్ తక్షణమే ఇవ్వాలని కోరారు.పాల రైతులకు గతంలో రాష్ట్ర ప్రభుత్వం,జగన్మోహన్ రెడ్డి గారు,ఒక లీటరుకు నా లుగు రూపాయలు ఇన్సెంటివ్ ఇస్తామని హామీ ఇచ్చారు.తక్షణమే అమలు చేయాలని రైతు లకు 50% సబ్సిడీతో పాడి పశువుల కొనుగోలుకు రుణాలు మంజూరు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో రైతు సంఘం నాయకుడు వివి. రమణ,సిఐటియు నాయకులు. ఎల్.కుళ్లాయప్ప,రామప్ప, శ్రీరాములు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## తంబాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా...



ఆలయాలకు రూ 1.75 లక్షలు ఆర్థిక సాయం చేసిన దాత జయచంద్రారెడ్డి..


**మదనపల్లి అక్టోబర్ 25 (జనసూర్య శ్రీ) :** పేదరిక,కరువు ప్రాంతమైన తంబళ్లపల్లె నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ముందుకు వస్తానని మురుసు కాపు రాష్ట్ర నాయకుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త దాసిరిపల్లి జయచంద్రారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన కురబలకోట మండలం పిచ్చలవాండ్లపల్లి, తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లె పంచాయతీ బేరిపల్లె గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి పలు ఆలయాల నిర్మాణాలకు ఆర్థిక సాయం అందించారు. అభాగ్యులను ఆదుకొని అభయహస్తం ఇచ్చారు. కొంగవారి పల్లి వద్ద శ్రీకృష్ణ భగవానుని ఆలయ నిర్మాణానికి తమ వంతు సాయంగా ఒక లక్ష 50 వేల రూపాయలు, కోసువారిపల్లి గ్రామంలోని బేరిపల్లిలో ఆలయ నిర్మాణానికి 20వేల రూపాయలు అలాగే కోసువారిపల్లిలో అనారోగ్యంతో బాధపడుతున్న హరిప్రసాద్ రెడ్డికి వైద్య ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయలను ఆయా గ్రామ పెద్దలకు అందజేశారు.ఈ సందర్భంగా జయ చంద్రారెడ్డి మాట్లాడుతూ పురాతన ఆలయాలు,గుళ్ళు, గోపురాలు పరిరక్షిం చుకోవాల్సిన బాధ్య త మనదేనన్నారు. తంబళ్లప ల్లె నియోజకవర్గం అన్ని రంగా లలో అభివృద్ధి వైపు నడవా లంటే ముఖ్యంగా రైతు పండిం చిన పంటకు పెట్టుబడి, గిట్టుబాటు ధర, ఉపాధి హామీ రైతు లకు అనుసంధానం, రైతులకు విరివిగా ఉచిత బోర్లు, డ్రిప్పు లు, వ్యవసాయ పనిముట్లు సబ్సిడీతో ఎరువులు, విత్తనా లు, క్రిమిసం హారక మందులు అందజేయాల్సి ఉందన్నారు. విరివిగా పారిశ్రామిక వాడలు నిర్మించి, వృత్తి, విద్య, నైపుణ్యత పెంచి నిరుద్యోగ సమస్య నిర్మూలించాల్సి ఉందన్నారు. ఎవ రికి ఏ కష్టం వచ్చినా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి అన్నివేళలా ముందుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో తరుగు శివారెడ్డి, ముదివేడు మాజీ సర్పంచ్ వైజి రమ ణ,దాదంవారిపల్లి సర్పంచ్ డి ఆర్ వెంకటరమణారెడ్డి, పిచ్చల వాండ్లపల్లి సర్పంచ్ సురేంద్ర,మాజీ వైస్ ఎంపీపీ భూమిరెడ్డి , గిరిధర్ రెడ్డి, మార్కిరి ఆంజనేయ రెడ్డి ,దాదం లోక నాథ్ రెడ్డి, శంకర్ రెడ్డి,మామిడి గుంపుల ప్రభాకర్ రెడ్డి, నంది శెట్టి వీధి మగ్గాలు భాస్కర్, రామి గాని వారి పల్లి వెంకటరమణారెడ్డి,బి మల్లయ్య, ఎంపిటిసి కె బంజారా రెడ్డి, వై. మారప రెడ్డి, రెడ్డెప్ప,బీద మల్లయ్య,భాస్కర్, భీధం రాజన్న, టి.నాగమ ల్లు,శేఖర్,భద్రప్ప,మల్లికార్జున ,రెడ్డెప్ప,కొంగ కృష్ణ రెడ్డి,అశోక్ రెడ్డి, చిన్నపరెడ్డి, దొమ్మరెడ్డప్ప, శ్రీరాములు, సురేంద్ర యాదవ్, రాజశేఖర్, బేరు శ్రీనివాసులు, శంకర్ రెడ్డి ,ఎర్రప్ప, మజ్జిగ చిన్న రెడ్డప్ప, మల్లయ్య, రామ్మోహన్ పాల్గొన్నారు.

## ఒక్క వీడియోతో కదులుతున్న పునాదులు?

ఒక్క మహిళా ఉద్యోగి. 8.48 నిమిషాల నిడివి గల వీడియో. వందల కొద్దీ డాక్యుమెంట్లు.వెరసీ ప్రపంచంలో అత్యంత విలువైన సోషల్ మీడియా కంపెనీ మెటా పునాదులు ఒక్కొక్కటిగా కదులుతున్నాయా? 2021లో మెటా (అప్పడు ఫేస్బుక్)లోని అక్రమాల్ని బయటపెట్టింది తానేనంటూ వెలుగులోకి వచ్చిన ఓ వీడియోతో గంటల వ్యవధిలో ఆ సంస్థ రూ.50 వేల కోట్లు నష్టపోయింది. ప్రారంభంలో ఆ వీడియోలో మహిళ చేసిన ఆరోపణల్ని ఆ సంస్థ సీఈవో జుకర్ బెర్గ్ సైతం ఇదంతా 'టీ కప్పులో తుఫాను' అని అనుకున్నారు. కానీ మెటాను ముంచే విధ్వంసానికి దారితీస్తుందను కోలేదు. కానీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగింది. తాజాగా, ఆ వీడియో తాలుకు ప్రభావం మరోసారి మెటాపై పడింది.మెటా, ఆ సంస్థకు చెందిన ప్రముఖ ఫొటో/వీడియో షేరింగ్ యాప్ ఇన్స్టాగ్రామ్కు భారీ షాక్ తగిలింది. 41 రాష్ట్రాలకు చెందిన పిటిషనర్లు కోర్టును ఆశ్రయించారు. సోషల్ మీడియా ప్లాట్ఫారమ్లు యువతను వ్యసనపరులుగా మార్చడం ద్వారా వారిలో మానసిక రుగ్మతలు పెరిగేలా ఆజ్యం పోస్తున్నాయని ఆరోపిస్తు న్నారు. మెటా, ఇన్స్టాగ్రామ్పై ఓక్లాండ్, కాలిఫోర్నియా, ఫెడరల్ కోర్టులో ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా కాలిఫోర్నియా, న్యూయార్క్తో పాటు మరో 33 రాష్ట్రాల పిటిషనర్లు.. ఈ రెండు ఫ్లాట్ఫామ్లు తప్పుడు ప్రచారాలు చేస్తూ పదే పదే తప్పుదారి పట్టిస్తున్నాయని.. వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరిని ప్రలోభపెట్టి.. ఆన్లైన్లో గంటల కొద్ది గడిపేలా శక్తివంతమైన టెక్నాలజీని మెటా ఉపయోగిం చుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. తద్వారా ఆదాయాన్ని గడించి లాభపడుతుందని అన్నారు. ఓ వైపు అడ్వటైజర్లు చేజారిపోకుండా యువతను కట్టిపడేయడంలో మెటా వ్యూహాత్మకంగా ఎలా వ్యాపారం చేస్తుందో వారు వివరించారు. ముఖ్యంగా, పలు అంతర్జాతీయ సంస్థలు తమ ఉత్పత్తుల అమ్మకాలు జరి గేలా చిన్న వయస్సు వారినే తమ వ్యాపారానికి అనువుగా మార్చుకుంటున్నాయి.

# కంటెంట్ సినిమాను దాచేశారే

ఒక స్టార్ హీరో సినిమా ఎనిమిదేళ్లు నిర్మాణంలో ఉండటం చిన్న విషయం కాదు. విక్రమ్ ధృవ నచ్చత్తిరమ్ నవంబర్ 24న విడుదల కాబోతోంది. ఎప్పుడో 2016లో షూటింగ్ మొదలుపెట్టిన దర్శకుడు గౌతమ్ మీనన్ సంవత్సరాల తరబడి దీన్ని చెక్కుతునే ఉన్నారు.ఆర్థిక కారణాల వల్ల పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఆగిపోవడంతో కేవలం ఆ డబ్బుల కోసమే నటించడం మొదలు పెట్టానని ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో ఆయన చెప్పడం సంచలనం రేపింది. సరే ఏదైతేనేం ఎట్టకేలకు గజేంద్ర మోక్షం దక్కి థియేటర్లలో అడుగు పెడుతోంది. తాజాగా తమిళ వెర్షన్ ట్రైలర్ ని రిలీజ్ చేశారు. రేపో ఎల్లుండో తెలుగు వస్తుంది. కంటెంట్ చూస్తే ఆసక్తికరంగా ఉంది. తీవ్రవాదుల దుశ్చర్యలను ఆపేందుకు బేస్ మెంట్ పేరుతో పదకొండు మంది స్పెషల్ టీమ్ ని తయారు చేస్తాడో ఆఫీసర్. ఒక్కొక్కరికి ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. వీళ్ళ ఉనికి కానీ చర్యలు కానీ ఏవీ అభ్యంతర పెట్టడానికి ఉండనంత అధికారం ఇస్తారు. ఏ దేశమైన వెళ్లొచ్చు. ఏం కావాలన్నా చేయొచ్చు. కానీ ఖచ్చితంగా అది ఇండియా కోసమే అయ్యుండాలి. వీళ్ళలో చాలా అగ్రెసివ్ గా ఉండేది, దూసుకుపోయే మనస్తత్వం ఉన్నది జాన్ ఒక్కడే. అతనే చియాన్ విక్రమ్. మరి వీళ్ళందరూ పూనుకున్న సంకల్పం చివరికి నెరవేరిందా లేదా నెలాగి చూడాలి. విజువల్స్ గట్రా చాలా రిచ్ గా ఉన్నాయి. ప్రొడక్షన్ వేల్యూస్ ఏ లోటు రానివ్వలేదనిపిస్తోంది. హీరోయిన్ గా పెళ్లి చూపులు ఫేమ్ రీతూ వర్మ నటించడం విశేషం. హరీష్ జైరాజ్ సంగీతం సమకూర్చారు. పార్తీబన్, రాధికా, జైలర్ ఫేమ్ వినాయకన్ ఇలా పెద్ద క్యాస్టింగే ఉంది. స్టైలిష్ మేకింగ్ లో తనదంటూ ప్రత్యేక ముద్ర వేసిన గౌతమ్ మీనన్ తీసిన వెంకటేష్ ఘర్షణ, కమల్ హాసన్ రాఘవన్, అజిత్ ఎంత వాడు కానీలు మన ఆడియన్స్ లోనూ కల్ట్ ఫాలోయింగ్ తెచ్చుకున్నాయి. ధృవ నచ్చత్తిరమ్ కూ ఆ ఛాన్స్ కనిపిస్తోంది. ఇది చాప్టర్ 1. ఇంకో భాగం వచ్చే ఏడాది ప్రారంభంలో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు.





# నాని మిక్సింగ్ అదిరిందిగా..

ఏ బ్యాగ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టి చిన్న, మీడియం రేంజ్ సినిమాలతోనే మంచి ఫలితాలందుకుని.. ఒక్కో మెట్టు ఎదుగుతూ వచ్చిన హీరో నేచురల్ స్టార్ నాని. ఆల్రెడీ టాలీవుడ్ మిడ్ రేంజ్ స్టార్లలో ఒకడిగా మంచి స్థాయిలోనే ఉన్నాడు నాని. ఐతే ప్రతి హీరో ఒక స్థాయి అందుకున్నాక తర్వాత రేంజికి వెళ్లడానికి ప్రయత్నించడం మామూలే. నాని కూడా ఆ ప్రయత్నంలోనే ఉన్నాడు. తన మార్కు క్లాస్ టచ్ ఉన్న, కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలు చేస్తూనే ఇంకోవైపు మాస్ టచ్ ఉన్న సినిమాలు కూడా ప్రయత్నిస్తున్నాడు.ఒకప్పుడు 'ఎంసీఏ'.. ఈ మధ్య 'దసరా' లాంటి చిత్రాలు నానికి మాస్‌లో ఫాలోయింగ్ పెంచాయి. క్లాస్ పాత్రలు మాత్రమే చేయగలడన్న ముద్రను చెరిపేశాయి. ముఖ్యంగా 'దసరా'తో అతను పెట్టిన బాక్సాఫీస్ నంబర్లు చూసి చాలామంది షాకయ్యారు. బడ్జెట్, బిజినెస్, కలెక్షన్లు.. ఇలా అన్ని రకాలుగా నాని స్థాయిని పెంచిన సినిమా అది. అలా మైండ్ లెస్ మాస్ చూపించలేదు అందులో. కథాకథనాల్లో వైవిధ్యం కనిపిస్తుంది. మాస్ టచ్ ఇస్తూనే ఇలా వైవిధ్యం కూడా చూపించడం నాని ప్రత్యేకత.తమిళంలో సూర్య ఇలాంటి ప్రయత్నాలే చేస్తుంటాడు. ఇప్పుడు నాని 'దసరా' బాటలోనే మరో మాస్ టచ్ ఉన్న ప్రయోగాత్మక సినిమాకు రెడీ అయ్యాడు. అదే.. సరిపోదా శనివారం. ఈ చిత్రం ఫస్ట్ టీజర్ చూస్తే.. 'గజిని' లాంటి సినిమాలు గుర్తుకు వచ్చి ఉంటే ఆశ్చర్యం లేదు. అందులో మాస్ ఉంటుంది. అదే సమయంలో కథలో వైవిధ్యం కూడా కనిపిస్తుంది. ఇలాంటి సినిమాలు అంచనాలకు తగ్గట్లు ఉంటే వాటి రేంజే మారిపోతుంది. 'సరిపోదా శనివారం'లో హీరోకు శనివారం బాగా కలిసొచ్చి ఆ రోజు ఉగ్రరూపం చూపించేలా కనిపిస్తున్నాడు.

# మెగాస్టార్‌తో తలపడే విలన్‌గా రానా?

చిరంజీవి తన 156వ సినిమాను శ్రీవశిష్ఠ దర్శకత్వంలో చేయనున్నారు. ఈ రోజునే ఈ సినిమా పూజా కార్యక్రమాలను జరుపుకుంది. ఇది సోషియో ఫాంటసీ జోనర్లో నడిచే కథ. ఈ తరహా కథలను తెరకెక్కించడం పెద్ద బ్యానర్ల వల్లనే అవుతుంది. అందువల్లనే యూవీ బ్యానర్ వారు ముందుకు వచ్చారు. ఈ సినిమాలో ముగ్గురు కథానాయికలు ఉండనున్నట్టుగా వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే అనుష్క .. నయనతార పేర్లు వినిపిస్తున్నాయి. కథానాయికల సంగతి అటుంచితే, ప్రతినాయకుడిగా ఎవరు కనిపించనున్నారనేది అందరిలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ నేపథ్యంలో 'రానా' పేరు వినిపిస్తూ ఉండటం విశేషం. 'రానా'కి పాన్ ఇండియా ఇమేజ్ ఉంది .. పవర్ఫుల్ విలనిజాన్ని పండించడంలో ఆయనకి మంచి అనుభవం ఉంది. అందువలన శ్రీవశిష్ఠ ఆయనను సంప్రదించినట్టుగా .. రానా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా వార్తలు వస్తున్నాయి. 'జగదేకవీరుడు అతిలోక సుందరి' తరువాత చిరంజీవి చేస్తున్న సోషియో ఫాంటసీ సినిమా ఇదే కావడం .. విలన్ గా రానా పేరు వినిపిస్తుండటం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.



# సుడిగాలి సుధీర్ కొత్త సినిమా వచ్చేస్తుంది

బుల్లి తెర ప్రేక్షకులను అలరించి తిరుగులేని ఇమేజ్‌ను సంపాదించుకున్న సుడిగాలి సుధీర్ ఇప్పుడు సిల్వర్ స్క్రీన్‌పై కూడా ఆడియెన్స్‌ని మెప్పిస్తున్నారు. 'గాలోడు' చిత్రంతో బ్లాక్ బస్టర్ సాధించిన సుధీర్ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం 'కాలింగ్ సహస్ర'. షాడో మీడియా ప్రొడక్షన్స్, రాధా ఆర్ట్స్ పతాకాలపై అరుణ్ విక్కిరాలా దర్శకత్వంలో విజేష్ తయాల్, చిరంజీవి పమిడి, వెంకటేశ్వర్లు కాటూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సుధీర్ సరసన డాలీషా హీరోయిన్‌గా నటిస్తోంది. తాజాగా ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా...చిత్ర నిర్మాత వెంకటేశ్వర్లు కాటూరి మాట్లాడుతూ "నిర్మాతలుగా 'కాలింగ్ సహస్ర' మా తొలి అడుగు. మాకు ఇదొక స్వీట్ మెమొరీ. డైరెక్టర్ అరుణ్, హీరో సుధీర్, హీరోయిన్ డాలీషా సపోర్ట్‌తో సినిమాను పూర్తి చేశాం. ఔట్ పుట్ సూపర్‌గా వచ్చింది. సరికొత్త సుధీర్‌ను చూస్తారని నమ్మకంగా చెబుతున్నాను. ఇందులో సుధీర్ పాత్రను వెండి తెరపై చూసిన ఆడియెన్స్ వామ్మో సుధీర్ ఇలాంటి పాత్రలో కూడా నటిస్తారా అనేంత వైల్డ్‌గా, థ్రిల్లింగ్ ఎలిమెంట్‌తో, మాసీగా ఉంటుంది. ప్రేక్షకులు ఊహించని మలుపులతో సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌గా ఆకట్టుకోనుంది మా కాలింగ్ సహస్ర మూవీ. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. నవంబర్‌లో సినిమాను విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నాం ' అన్నారు.



Printer,Publisher and owned by: OGETI BHASKARA, printed at M/S Bhaskara publications,Bhairava nagar,anantapuramu, Andhra Pradesh,Published from Dno 5/134, 7th cross, Bhairava nagar,anantapuramu,515001. State editor:ogeti BhaskaraCell :9440520683Email.bhaskar.oget@gmail.com R.N.I.no-APTEL16159